# పరిశుద్ధాత్మను నమ్ముచున్నాము

రెండవ పాఠము

లోకములో

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2012 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన, థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుంచి వ్రాతమూలకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహాయిస్తే, పునఃర్ముద్రింపబడకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపింపబడిన థర్డ్ మిలీనియం పరిచర్యలు ఒక లాభాపేక్షలేని క్రైస్తవ వ్యవస్థగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను సమకూర్చు నిమిత్తము ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

వర్తమాన కాలములో హితమైన, లేఖనానుసారమైన క్రైస్తవ నాయకత్వ శిక్షణ కొరకు ఇతోధికంగా అధికమవుతున్న విశ్వవ్యాప్త అవసరతకు ప్రతిస్పందనగా, మేము తేలికగా ఉపయోగించడానికి వీలైన, దాతల పోషణతో, బహుముఖ ప్రసార మాధ్యమముల ద్వారా ప్రయోగింపబడగల వేదపాఠ అధ్యయన శాల పాఠ్య క్రమమును ఐదు ప్రధాన భాషలలో (ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్, మాండరిన్ చైనీస్, మరియు అరబిక్) సిద్ధం చేస్తున్నాము మరియు ఇది అత్యావశ్యకమైయున్నవారికి, ప్రాథమికంగా సంప్రదాయిక విద్యనభ్యసించడానికి అందుబాటులేని, లేదా ఆర్థికంగా భరించలేని క్రైస్తవ నాయకులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాము. పాఠములన్నియు రచింపబడినవి, రూపొందింపబడినవి, మరియు సంస్థలోపలే సిద్ధంచేయబడుతున్నవి, మరియు శైలి మరియు నాణ్యతలో హిస్టరీ ఛానల్©లో ప్రసారమగువాటి వలెనున్నవి. క్రైస్తవ నాయకులకు శిక్షణ నిచ్చుటకు ఈ అసమానమైన, ఖర్చుకు తగిన ఫలితమునిచ్చు పద్ధతి చాలా కార్యసార్థకమైనదై యున్నదని ప్రపంచమందంతటను రుజువయ్యింది. విద్య మరియు సజీవ వ్యంగ్య చిత్రముల ఉపయోగములో ప్రయోజనపడు విశిష్టమైన వీడియో చిత్రముల ఉత్పత్తి విషయంలో మేము టెల్లి అవార్డ్స్ గెలుచుకున్నాము, మరియు మా పాఠ్య క్రమము ప్రస్తుతము 192 కంటే ఎక్కువ దేశాలలో ప్రయోగింపబడుతుంది. థర్డ్ మిలీనియం పరిచర్యల యొక్క సాహిత్యం మొదలగు వస్తువులైన డీవీడీ, ముద్రణ, ఇంటర్నెట్, ఉపగ్రహ దూరదర్శిని ప్రసారములు, మరియు రేడియో మరియు దూరదర్శిని ప్రసారముల రూపంలో వాడబడుతున్నవి.

ఈ పరిచర్యలను గూర్చి మరియు మీరు మాతో కలసి ఎలా పరిచర్య చేయవచ్చునో తెలిసికొనగోరుచున్నట్లయితే, అదనపు సమాచారం కొరకు http://thirdmill.org ను సందర్శించండి.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము.......... 1
సృష్టి.......... 2
దైవకృతము.......... 5
ప్రకృతి.......... 6
మానవాళి.......... 9
ప్రత్యక్షత.......... 16
నమూనాలు.......... 16
సహజ మరియు అతీంద్రియ ప్రత్యక్షత.......... 16
విమోచనకరమైన మరియు విమోచనకరము-కాని ప్రత్యక్షత.......... 17
సాధారణ మరియు ప్రత్యేకమైన ప్రత్యక్షత.......... 18
క్రియ మరియు మాట ప్రత్యక్షత.......... 19
మధ్యవర్తిత్వ మరియు తక్షణ ప్రత్యక్షత.......... 20
మూలము.......... 20
ప్రవచనము మరియు లేఖనము యొక్క ప్రేరణ.......... 22
వెలిగింపబడుట మరియు అంతరంగ నడిపింపు.......... 23
అద్భుతములు, సూచకక్రియలు మరియు మహాత్కార్యములు.......... 24
సాధారణ కృప.......... 28
మంచితనమును ప్రచురపరచుట.......... 29
జీవమును ప్రచురపరచుట.......... 32
ముగింపు.......... 35



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# పరిశుద్ధాత్మను నమ్ముచున్నాము

రెండవ పాఠము

లోకములో

## ఉపోద్ఘాతము

దేవుడు లోకమును సృష్టించి అటుతరువాత విడిచిపెట్టేశాడు అని, వివిధ స్థలములలో మరియు కాలములలో కొందరు తత్వవేత్తలు చెప్పారు. మరియు అది అప్పటినుండి దానంతటదే కొనసాగుతుంది. ఉదాహరణకు, ప్రాచీన గ్రీకు తత్వవేత్తల రచనలలో ఈ విధమైన ఆలోచనలు ఉన్నాయి. అయితే ఇది పదిహేడు మరియు పద్దెనిమిదవ శతాబ్దములలో పశ్చిమములో "డేయిసం" అని పిలువబడే తత్వశాస్త్రము ద్వారా ప్రసిద్ధి చెందినది. డేయిసం దేవునిని దైవికమైన గడియారము చేసినవానిగా మరియు సృష్టిని ఒక గడియారము వర్ణిస్తుంది. దేవుడు గడియారమును సృష్టించి దానిని చుట్టివేసి, దానిని ఒక అలమరపై పెట్టి, దానంతట అదే నడచునట్లు వదిలేసాడు అని అది బోధిస్తుంది. మరియు అప్పటినుండి కూడా ఆయన దానిని ముట్టుకోలేదు.

అయితే లేఖనము భిన్నమైన చిత్రమును ఇస్తుంది. సత్యవంతుడైన దేవునికి, సృష్టి అనేది ఒక గడియారము కాదు. అది రాజ్యము, పౌరులతో నిండిన రాజ్యముగా ఉంది మరియు దేవుడు తన రాజ్యమును చురుకుగా కొనసాగిస్తాడు మరియు పాలిస్తాడు, మరియు దాని ప్రజలతో సంబంధములను ఏర్పాటు చేస్తాడు. మరియు ఈ మార్గములలో లోకములో ప్రత్యక్షంగా పాలుపొందే త్రిత్వములోని పురుషమూర్తి పరిశుద్ధాత్ముడై ఉన్నాడు.

*పరిశుద్ధాత్మను నమ్ముచున్నాము* అను మన పాఠ్యక్రమములో ఇది రెండవ పాఠము, మరియు దీనికి "లోకములో" అను శీర్షికనిచ్చాము. ఈ పాఠములో, సృష్టిలో పరిశుద్ధాత్ముని యొక్క పాత్ర మీద మనము దృష్టిపెడతాము.

లోకములో పరిశుద్ధాత్ముని పని యొక్క నాలుగు కోణములను మనము పరిశీలన చేద్దాము. మొదటిగా, విశ్వము ఆరంభమైనప్పుడు ఆయన చేసిన సృష్టిని గూర్చి మనం వివరిద్దాము. రెండవదిగా, కొనసాగుచున్న ఆయన దైవకృతమును మనము చూద్దాము, ఆయన దాని ద్వారా సృష్టిని పాలిస్తాడు మరియు కొనసాగిస్తాడు. మూడవదిగా, సృష్టి ద్వారా ఆయన అనుగ్రహించు ప్రత్యక్షతను పరిశీలిద్దాము. మరియు నాలుగవదిగా, మానవాళికి ఆయన అనుగ్రహించు సాధారణ కృపను మనము చూద్దాము. సృష్టిని చేయుటలో ఆత్మ యొక్క పనిని మొదటిగా చూద్దాము.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

# సృష్టి

1647లో రచించబడిన వెస్ట్మిన్స్టర్ లార్జర్ కేటకిజంలోని 15వ ప్రశ్న ఈ విధంగా అడుగుతుంది:

> సృష్టి కార్యము ఏమిటి?

కేటకిజం యొక్క జవాబును వినండి:

> సృష్టి కార్యము ఏమిటంటే, దేవుడు తన మాటలోని శక్తితో, ఆరంభములో, శూన్యములో నుండి లోకమును, అందులోని సమస్తమును ఆరు దినములలో తనకొరకు చేశాడు మరియు మంచిగా చేశాడు.

ఈ జవాబులో, విశ్వమును సృష్టించు దేవుని యొక్క ప్రాథమిక సృజనాత్మక పనిని కేటకిజం గుర్తిస్తుంది. అయితే ఈ జవాబుతో అనుసంధానంగా ఉన్న లేఖనభాగములు, సృష్టిలో నూతన విషయములను సృష్టించుట కొనసాగించుట, అనగా మానవులను సృజించుట కూడా ఉంది అని గుర్తిస్తాయి.

మునుపటి పాఠంలో, అపొస్తలుల విశ్వాస ప్రమాణము సృష్టి కార్యమును తండ్రికి ఆపాదిస్తుంది అని మనం చెప్పాము. మరియు సృష్టిని ఆరంభించింది తండ్రి అని చెప్పడం ఖచ్చితంగా వాస్తవమై ఉంది. అయితే కుమారుడు మరియు పరిశుద్ధాత్ముడు కూడా ఈ పనిలో నిమగ్నమయ్యారు అని లేఖనము స్పష్టం చేస్తుంది. ఉదాహరణకు, తండ్రి నుండి కుమారుని ద్వారా సృష్టి ఆవిర్భవించింది అని 1 కొరింథీయులకు 8:6 చెబుతుంది. తండ్రి ప్రణాళిక ప్రకారం మరియు కుమారుని ద్వారా త్రిత్వములోని పురుషమూర్తియైన పరిశుద్ధాత్ముడు ఆ పనిని కొనసాగించాడు అని వేదాంతవేత్తలందరు సాధారణంగా అంగీకరిస్తారు.

చరిత్రయందంతటా, పరిశుద్ధాత్ముని యొక్క సృజనాత్మక కార్యమును చూపించుటకు వేదాంతవేత్తలు ఆదికాండము 1ను నివేదించారు. దేవుడు "తన వాక్శక్తి ద్వారా" విశ్వమును, అందులోని సమస్తమును ఎలా చేశాడో ఈ అధ్యాయము వివరిస్తుంది. ఆదికాండము 1:1-2లో కథనము ఎలా ఆరంభమౌతుందో వినండి:

> ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను; చీకటి అగాధ జలము పైన కమ్మియుండెను; దేవుని ఆత్మ జలముల పైన అల్లాడుచుండెను (ఆదికాండము 1:1-2).

మునుపటి పాఠంలో మనం చూచినట్లుగా, పాత నిబంధన గ్రంథము పరిశుద్ధాత్ముడిని దైవత్వములో ఒక ప్రత్యేకమైన పురుషమూర్తిగా గుర్తించదు. అయినను, దేవుడు తన ఆత్మ ద్వారా లోకమును సృష్టించాడు అని అది సూచిస్తుంది. మరియు దేవుని ఆత్మను గూర్చిన క్రొత్త నిబంధన ప్రత్యక్షత వెలుగులో, సృష్టి యొక్క ఈ కార్యములు పరిశుద్ధాత్ముడు చేసిన పనియై ఉన్నాయి అని చెప్పడం సమంజసంగా ఉంటుంది.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

సృష్టి చేయబడిన సమయంలో, పరిశుద్ధాత్ముడు “జలముల పైన అల్లాడుచుండెను” అని ఆదికాండము 1 చెబుతుంది. *“అల్లాడుచుండెను”* (רחף) అని అనువదించబడిన రఖాఫ్ అను హెబ్రీ పదము, పంచ గ్రంథములో మరొకచోట ఒకసారి మాత్రమే ఉపయోగించబడింది. ద్వితీయోపదేశకాండము 32:11లో, ఇశ్రాయేలుతో దేవునికి ఉన్న సంబంధమును వివరించుటకు పక్షిరాజు తన పిల్లలను కాపాడుచున్న చిత్రమును అలంకారరూపకముగా మోషే ఇక్కడ ఉపయోగించాడు. ఒక శక్తివంతమైన పక్షి దాని పిల్లలను కాపాడుచున్న మరియు పోషించుచున్న ఆలోచనను తెలియపరచుట కొరకు ఈ వాక్యభాగము రఖాఫ్ ను(רחף) ఉపయోగిస్తుంది. కాబట్టి, సృష్టి యొక్క జలముల పైన దేవుని ఆత్మ అల్లాడుచుండెను అని మనము చదివినప్పుడు, ఆత్మ దేవుని వాక్కు ప్రకారం, సృష్టిని మలచిన మరియు పోషించిన తల్లి లేదా తండ్రిగా ఉన్నాడు అని అర్థమిస్తుంది.

1616-1683 వరకు నివసించిన ప్యూరిటన్ రచయిత మరియు వేదాంతవేత్తయైన జాన్ ఓవెన్, తన రచనయైన *ఎ డిస్కోర్స్ కన్సర్నింగ్ ది హోలీ స్పిరిట్* లో పరిశుద్ధాత్ముని యొక్క సృజనాత్మక శక్తిని గూర్చి మాట్లాడాడు. పుస్తకము 1, అధ్యాయము 4లో, ఆదికాండము 1లోని పరిశుద్ధాత్ముని యొక్క పనిని గూర్చి ఇలా వివరించాడు:

> ఆయన లేకుండా సమస్తము మృత సముద్రముగా, గందరగోళ అగాధముగా, చీకటి కమ్ముకొనినదిగా, ఏమియు సృష్టింపలేనిదిగా ఉంది ... కానీ దేవుని ఆత్మ దానిపై కదలాడుట ద్వారా, దానికి సైన్యమును మరియు ఒక ఆభరణమును ఏర్పరచునట్టి అన్ని విధములైన నియమములు, రకములు మరియు విషయముల రూపములు దానిలోనికి ప్రసరించబడ్డాయి.

ఇక్కడ ఉపయోగించిన భాష ఒక విధముగా పురాతనమైనదైనప్పటికీ, ఓవెన్ యొక్క అభిప్రాయం ఏమిటంటే పరిశుద్ధాత్ముడు సృష్టిని రూపించక మునుపే, అది శూన్యముగాను మరియు నిర్జీవమైన నీరుగాను ఉంది. అయితే ఆత్మ సంచారము చేసినప్పుడు, ఆయన క్రమమును ఏర్పరచి, జీవమును పోశాడు.

ఆదికాండము 1:1, 2లో మనము చూసినట్లుగా, పరిశుద్ధాత్ముడు చేసిన పనికి మునుపు, సృష్టి “నిరాకారముగాను మరియు శూన్యముగా”ను ఉంది. ఇక్కడ ఇవ్వబడిన చిత్రము అంధకారము మరియు శూన్యముగా ఉంది. వెలుగు లేదు, ఆకారము లేదా క్రమము లేదు, మొక్కలు లేవు, మరియు సృష్టములు లేవు. అయితే ఆదికాండము 1:3-31లో మనము చదువునట్లుగా, దేవుని ఆత్మ దానంతటిని మార్చివేశాడు. మొదటి మూడు దినములలో, ఆయన సృష్టి యొక్క నిరాకారముతో వ్యవహరించాడు. మొదటి దినమున, ఆయన వెలుగును చేశాడు, అదే విధముగా వెలుగును చీకటిని వేరుపరచాడు. రెండవ దినమున, జలముల మధ్య ఒక విశాలమును కలుగజేశాడు. ఈ విశాలతను మనము సాధారణముగా వాతావరణము లేదా ఆకాశము అని సూచిస్తాము, ఇది క్రింది ఉన్న లోకము నుండి నీటితో ఉన్న మేఘములను వేరుపరుస్తుంది.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

మూడవ దినమున, ఆరిన నేలను సృష్టించు రీతిగా ఆయన జలములను ఒకచోట కూర్చాడు. ఈ మూడు దినములలో, ఆయన పగలు మరియు రాత్రి, ఆకాశము మరియు జలములు, మరియు ఆరిన భూమిని దాని వృక్షములతో క్రమము చేయడం ద్వారా సృష్టి యొక్క సరిహద్దులను ఏర్పాటు చేశాడు.

తరువాత మూడు దినములలో — సృష్టి దినము యొక్క నాలుగవ దినము నుండి ఆరవ దినము వరకు — దేవుని ఆత్మ సృష్టి యొక్క శూన్యతతో వ్యవహరించాడు. మరియు ఆయన మునుపు సృష్టించిన వివిధ డొమైన్లను నింపుట ద్వారా ఆయన దీనిని చేశాడు. నాలుగవ దినమున, మొదటి దినమున ఆయన చేసిన పగలు మరియు రాత్రిని నింపుటకు ఆయన సూర్యుడిని, చంద్రుడిని, మరియు నక్షత్రములను చేశాడు. ఐదవ దినమున, జలరాశులను మరియు పక్షులను చేసి, రెండవ దినమున చేసిన సముద్రమును మరియు ఆకాశమును నింపాడు. ఆరవ దినమున, ఆయన మూడవ దినమున చేసిన ఆరిన నేలను నింపుటకు జంతువులను మరియు మానవులను సృజించాడు.

ఆదికాండము 1వ అధ్యాయముతో పాటుగా, ఇతర అనేకమైన వాక్యభాగములు కూడా దేవుని యొక్క సృజనాత్మక పనిని ఆయన యొక్క ఆత్మకు ఆపాదిస్తాయి. ఉదాహరణకు, సృష్టిని రూపించుటలో ఆత్మ పోషించిన పాత్రను గూర్చిన వివరణను యెషయా 40:12-13 అందిస్తుంది:

> తన పుడిసిటిలో జలములు కొలిచినవాడెవడు? జేనతో ఆకాశముల కొల చూచినవాడెవడు? భూమిలోని మన్ను కొలపాత్రలో ఉంచినవాడెవడు? త్రాసుతో పర్వతములను తూచినవాడెవడు? తూనికచేత కొండలను తూచినవాడెవడు యెహోవా ఆత్మకు నేర్పినవాడెవడు? ఆయనకు మంత్రియై ఆయనకు బోధపరచినవాడెవడు? ఎవనియొద్ద ఆయన ఆలోచన అడిగెను? (యెషయా 40:12-13).

వాస్తవంగా చెప్పాలంటే, దీనికి సూచిత జవాబు “ఎవరూ కాదు.” వీటిని కలుగజేసినది కేవలం దేవుని ఆత్మ మాత్రమే. మరియు సృష్టిని ఈ విధముగా నింపుటలో ఆత్మ చేసిన కార్యమును గూర్చి కీర్తనలు 104:24-30 ఈ విధంగా మాట్లాడుతుంది.

> యెహోవా, నీ కార్యములు ఎన్నెన్ని విధములుగా నున్నవి! జ్ఞానముచేత నీవు వాటన్నిటిని నిర్మించితివి నీవు కలుగజేసినవాటితో భూమి నిండియున్నది. అదిగో విశాలమైన మహాసముద్రము అందులో లెక్కలేని జలచరములు దానిలో చిన్నవి పెద్దవి జీవరాసులున్నవి... నీవు వాటి ఊపిరి తీసివేయునప్పుడు అవి ప్రాణములు విడిచి మంటి పాలగును. నీవు నీ ఊపిరి విడువగా అవి సృజింపబడును అట్లు నీవు భూతలమును నూతనపరచుచున్నావు (కీర్తనలు 104:24-30).

ఈ వాక్యభాగము నీరును, మొక్కలను మరియు సృష్టములను సృష్టించిన విధానమును గూర్చి నమోదు చేస్తుంది. మరియు ఇది ఈ కార్యమును ఆత్మకు ఆపాదిస్తుంది.

> సృష్టి వారములో పరిశుద్ధాత్ముడు చురుకుగా ఉన్నాడు. ఆయన ప్రధాన పాత్ర పోషించాడు. ఆదికాండము 1:2…పరిశుద్ధాత్ముడు జలముల మీద లేదా జలముల పైన అల్లాడుచుండెను అని చెబుతుంది…మరియు నేను దానిని గూర్చి ఆలోచించునప్పుడు, పరిశుద్ధాత్ముడు ఒక వ్యక్తి మనసును నూతనపరచుచున్నప్పుడు ఏమి చేస్తాడో అనుదానికి ఇది సారూప్యముగా ఉందని భావిస్తాను. "అల్లాడుచుండెను" అను మాట కొంతవరకు పరిశుద్ధాత్ముని నింపుదలను సూచిస్తుందని నేను అనుకుంటాను. మీకు తెలుసా, ఆదికాండము 1ను గూర్చిన అనేక విషయాలను నేను అర్థం చేసుకోలేను గాని, స్పష్టంగా అక్కడ కొంత భౌతిక విశ్వం ఉంది, దాని మీద పరిశుద్ధాత్ముడు అల్లాడుచున్నాడు, మరియు అక్కడ ఉన్నదానిలో నుండి సమస్తమును దేవుడు సృష్టించుటకు గాను అది ఒక ప్రారంభదశగా మరియు పరికల్పనగా ఉంది. కాబట్టి, పరిశుద్ధాత్ముడు జలములపైన అల్లాడుచున్నాడు. సృష్టి సమయములో, ఆయన, కుమారుడైన దేవుడు, తండ్రి, త్రిత్వములోని ముగ్గురు పురుషమూర్తులు పనిచేశారు.
>
> —రెవ. మైక్ ఒస్బోర్న్

సృష్టి వారములో లోకములో పరిశుద్ధాత్ముని యొక్క పనిని గూర్చి చర్చించాము గనుక, మిగిలిన చరిత్రయంతటిలో ఆయన కొనసాగించిన కార్యమును ఇప్పుడు చూద్దాము.

## దైవకృతము

వేదాంతపరమైన సాంప్రదాయములు కొన్నిసార్లు దైవకృతము యొక్క వివరణలను వివిధ మార్గములలో అర్థం చేసుకుంటాయి. అయితే, సాధారణంగా, ఇవాంజెలికల్ క్రైస్తవులు దీనిని ఈ విధంగా అర్థం చేసుకుంటారు:

> సృష్టిని, సృష్టములను, చర్యలను మరియు వస్తువులను పాలించు మరియు ఎత్తిపట్టుకొను దేవుని యొక్క పనియై ఉంది.

ప్రధానంగా, చరిత్రయంతటిలో లోకములో పరిశుద్ధాత్ముడు చేయు ప్రతిది దైవకృతము కలిగి ఉంటుంది. అయితే, సరళత కొరకు, మనము మన చర్చను దాని యొక్క సాధారణ పనులకు పరిమితము చేద్దాము. మరియు ఈ పాఠములో మరియు రానున్న పాఠములలో దాని యొక్క అనేక భాగములను ప్రత్యేకమైన అంశములుగా చర్చిద్దాము.

ఎక్కువగా, దైవకృతమును గూర్చి మాట్లాడు లేఖనభాగములు త్రిత్వములోని పురుషమూర్తులకు మధ్య వ్యత్యాసం చూపించవు. మరియు దేవుని యొక్క దైవకృతములో త్రిత్వములోని పురుషమూర్తులు పాలిభాగస్తులుగా ఉన్నారు అని మనం ఒప్పుకోవాలి. అయితే ఈ వాక్యభాగములలో, ఆత్మ యొక్క పాత్రను నొక్కిచెప్పడానికి మనకు ఇంకా తగినన్ని సూచనలు ఉన్నాయి.

పరిశుద్ధాత్ముని యొక్క దైవకృతమును రెండు భాగములుగా చర్చిద్దాము. మొదటిగా, ప్రకృతి రంగంలో ఆయన చేసిన పనిని చూద్దాము. మరియు రెండవదిగా, ప్రత్యేకంగా మానవాళి మధ్య ఆయన చేసిన పనిని చూద్దాము. మొదటిగా ప్రకృతిని చూద్దాము.

## ప్రకృతి

ప్రకృతిని, వైజ్ఞానిక దృక్పథములో నుండి మనం పరిశీలించినట్లయితే, అది స్వయంగా-బ్రతుకుతుంది అన్నట్లు కనిపిస్తుంది. వాతావరణం, భౌగోళము మరియు జీవశాస్త్రము స్థిరమైన సహజ నియమాలతో సాపేక్షంగా యాంత్రిక వ్యవస్థలుగా కనిపిస్తాయి. ఖగోళ శాస్త్రం, రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం, భూగర్భ శాస్త్రం మరియు ఇతర సహజ శాస్త్రాలకు కూడా ఇదే చెప్పవచ్చు. అయితే ప్రకృతిని సరిగా అర్థం చేసుకోవాలంటే, దేవుడు దానిని సృష్టించాడని, మరియు దాని వ్యవస్థలను ఆయన పాలించుచున్నాడు మరియు ఎత్తిపట్టుకున్నాడు అని మనం తెలుసుకోవాలని లేఖనము మనకు బోధిస్తుంది.

కీర్తనలు 135:6-7లో కీర్తనకారుడు ఇలా చెబుతున్నాడు:

> ఆకాశమందును భూమియందును సముద్రములయందును మహాసముద్రములన్నిటి యందును ఆయన తనకిష్టమైనదంతయు జరిగించువాడు భూదిగంతములనుండి ఆవిరి లేవజేయువాడు ఆయనే. వాన కురియునట్లు మెరుపు పుట్టించువాడు ఆయనే తన నిధులలోనుండి గాలిని ఆయన బయలువెళ్లజేయును (కీర్తనలు 135:6-7).

ప్రకృతిలో దేవుని దైవకృత శక్తి యొక్క నాటకీయమైన ప్రదర్శన, నోవహు దినములలో జలప్రళయం అని నిస్సందేహంగా చెప్పవచ్చును. మానవాళి యొక్క దుష్టత్వముకు ఫలితంగా దేవుడు ప్రపంచమంతటినీ జలప్రళయంతో నింపాడు అని ఆదికాండము 6-9 సూచిస్తుంది. మరియు ఈ తీర్పును అమలు చేయుటలో ఆత్మ యొక్క పాత్రను ఆదికాండము 6:3 సూచిస్తుంది. ప్రకృతిలో దేవుని యొక్క శక్తి నిర్గమకాండము 7-12లో ఐగుప్తుమీదికి వచ్చిన తెగుళ్లలో కూడా కనిపిస్తుంది. నిర్గమకాండము 14లో యెర్ర సముద్రము

పాయలు చేయబడిన సంఘటనలో కూడా మనము దీనిని చూస్తాము. మరియు ప్రకృతి మీద ఆత్మ యొక్క అద్భుతమైన శక్తిని, యెహోషువ 10:13లో మనం చదువునట్లు "జనులు తమ శత్రువులమీద పగతీర్చుకొనువరకు" సూర్యుడు ఆకాశమధ్యమున నిలిచినప్పుడు, అమోరీయుల మీద ఇశ్రాయేలీయులు చేసిన యుద్ధములో మనం చూస్తాము.

ప్రకృతిమీద తన సాధారణ దైవకృత నియంత్రణను గూర్చి యోబు 38-41లో దేవుడు స్వయంగా వర్ణించాడు. భూమి, సముద్రము, పగలు మరియు రాత్రి, వాతావరణము, మరియు జంతు సమూహము మీద ఆయన తన అధికారమును గూర్చి వివరించాడు. మరియు యోబు గ్రంథము త్రిత్వములోని ముగ్గురుపురుషమూర్తుల మధ్య వ్యత్యాసము చూపించనప్పటికీ, యోబు 34:14, 15 దేవుని ఆత్మను ప్రపంచములో ఆయన దైవ సంకల్పమును అమలు చేయువానిగా సూచిస్తుంది.

పరిశుద్ధాత్ముడు ప్రపంచము యొక్క లక్షణములను ఎల్లప్పుడు పునరుద్ధరిస్తూ, మరియు దాని యొక్క జీవుల జనాభాను పరిపాలించే విధంగా దానిని పాలిస్తాడు అని లేఖనము బోధిస్తుంది. ఉదాహరణకు, కీర్తనలు 135 మనకు చెబుతున్నట్లుగా, ఆయన వర్షమును, మేఘములను, గాలిని మరియు ఇతర మూలకములను చేశాడు. మరియు నదులను, లోయలను, పర్వతములను మరియు ఎడారులను చేయుట ద్వారా భూమి యొక్క భౌగోళమును మారుస్తున్నట్లు కీర్తనలు 65 వంటి చోట్ల మనం చూస్తాము. మరియు ఇతర అనేకచోట్ల, మొక్కలలో, జంతువులలో మరియు ప్రజలలో ఆయన నూతన జీవమును తెస్తాడు. సృష్టిలో కనిపించే ప్రతి నూతన కార్యము ఆత్మ కార్యముగా ఉంది.

పరిశుద్ధాత్ముని యొక్క సృష్టి కార్యమును గూర్చి కీర్తనలు 104 ఉద్ఘాటించుటను మనం జ్ఞాపకం చేసుకుంటాము. అదే కీర్తన దైవకృతమును గూర్చి కూడా మాట్లాడుతుంది. దేవుడు నీటి బుగ్గలను లోయలలోనికి పోస్తున్న విషయమును గూర్చి అది మాట్లాడుతుంది. ఆయన జంతువులకు ఆహారమును పెట్టు విధానమును అది ప్రస్తుతిస్తుంది. ఆయన మొక్కలకు మరియు చెట్లకు ఇచ్చు జీవమును, మరియు పక్షులకు మరియు ఇతర జంతువులకు ఆయన అనుగ్రహించు నివాసమును అది మెచ్చుకుంటుంది. మరియు ఆయన సూర్యుడిని మరియు చంద్రుడిని, పగలు మరియు రాత్రిని, మరియు వార్షిక ఋతువులను నియంత్రిస్తాడని అది మనకు నిశ్చయతనిస్తుంది. ఇవన్నియు సహజ వ్యవస్థల వలె అగుపడతాయి. అయితే దేవుడు వాటన్నిటిని నియంత్రిస్తాడు. కీర్తనలు 104:24-30ని వినండి:

> యెహోవా...నీవు కలుగజేసినవాటితో భూమి నిండియున్నది... తగిన కాలమున నీవు వాటికి ఆహారమిచ్చెదవని ఇవన్నియు నీ దయకొరకు కనిపెట్టుచున్నవి... నీవు గుప్పిలి విప్పగా అవి మంచివాటిని తిని తృప్తిపరచబడును... నీవు వాటి ఊపిరి తీసివేయునప్పుడు అవి ప్రాణములు విడిచి మంటి పాలగును. నీవు నీ ఊపిరి విడువగా అవి సృజింపబడును అట్లు నీవు భూతలమును నూతనపరచుచున్నావు (కీర్తనలు 104:24-30).

దేవుడు అక్షరార్థంగా ఆహారము సిద్ధము చేసి, చేతితో తినిపించడు అని కీర్తనాకారునికి తెలుసు. జంతువులు క్రమముగా మరియు తమతమ శ్రేణుల చొప్పున ఆహారమును తింటూ ఉంటాయి అని అతడు అర్థం చేసుకున్నాడు, కొన్నిసార్లు మనము దీనిని "ఆహార క్రమము" అని పిలుస్తాము. భూసంబంధమైన కోణం నుండి చూస్తే, ఈ ప్రక్రియ సహజమైనదిగా, స్వయం-నియంత్రణ వ్యవస్థగా కనిపిస్తుంది. అయితే దేవుడు ఈ ప్రవర్తనలను పాలించుచున్నాడు అని చూచుటకు ఈ మిడిమిడి అవగాహనను లేఖనము ప్రక్కనబెడుతుంది. మరియు యెషయా 34:15, 16లో ఇదే విధమైన ఆలోచనలను మనం చూస్తాము.

దేవుడు సృష్టిని నిలిచియుండే విధంగా నిర్వహిస్తాడు, అయితే దానిని పరిమితము కూడా చేయగలడు అని కీర్తనకారుడు చెప్పాడు. ప్రత్యేకంగా చెప్పాలంటే, దేవుని చిత్తము లేకుండా ఏ సృష్టము కూడా మరణించదు. వాటిని జీవింపజేయునట్లు వాటిలో ఉన్న ఊపిరిని, లేదా ఆత్మను ఆయన కొనసాగిస్తాడు. అవి చనిపోవలసిన సమయం వచ్చినప్పుడు ఆయన వాటి ఊపిరిని లేదా ఆత్మను తీసివేస్తాడు. మరియు సృష్టితో ఈ విధమైన సంకర్షణను కీర్తనకారుడు దేవుని ఆత్మకు ఆపాదించాడు.

కొండమీద చేసిన ప్రసంగములో జీవిత ఆవశ్యకములను గూర్చి చింతించుట ఆపివేయుమని ఆయన తన శ్రోతలను ప్రోత్సహించినప్పుడు యేసు ఇదే విధమైన ఆలోచనను గూర్చి మాట్లాడాడు. మత్తయి 6:26-33లో యేసు చెప్పిన మాటలను వినండి:

> ఆకాశపక్షులను చూడుడి; అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు; అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించు చున్నాడు...అడవిపువ్వులు ఏలాగు నెదుగుచున్నవో ఆలోచించుడి. అవి కష్టపడవు, ఒడకవు అయినను తన సమస్త వైభవముతో కూడిన సొలొమోను సహితము వీటిలో నొకదానివలెనైనను అలంకరింపబడలేదు...కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును (మత్తయి 6:26-33).

యేసు అభిప్రాయం ప్రకారం, ప్రజలు దేవుని రాజ్యమును నీతిని వెదకినట్లయితే, వారి అనుదిన అవసరతలను తీర్చుటకు దేవుడు ఆయన యొక్క దైవకృతము ద్వారా కార్యము చేస్తాడు.

> సరే, మనము దేవుని దైవకృతమును గూర్చి మాట్లాడునప్పుడు, దేవుడు తన సృష్టిని మరియు సృష్టములన్నిటిని కాయు విధానమును గూర్చి మాట్లాడుచున్నాము. కాబట్టి, దేవుడు ప్రపంచమును సృష్టిని చేశాడు మరియు మరేదో చేయుటకు ఆయన తిరుగుచున్నాడు అని మాత్రమే మనము నమ్ముట లేదు. కాదు, దేవుడు తన శక్తి ద్వారా ప్రపంచమును కొనసాగిస్తాడు. ఆయన వాక్యము ద్వారా, ఆయన ఆత్మ ద్వారా దేవుడు ప్రపంచమును పోషించుటను కొనసాగిస్తాడు. కాబట్టి, దేవుడు మనకు

> అవసరమైనది అనుగ్రహించుటను గూర్చి మనం ఆలోచన చేస్తాము: ఆహారము, నీరు, గాలి, మనము తీసుకనేవన్నీ దేవుడు అనుగ్రహించాడు.
>
> —రెవ. డా. జస్టిన్ టెర్రి

దైవకృతము అను దేవుని పనిని యేసు తండ్రికి ఆపాదించాడు అని చెప్పుటకు మనము ఒక నిమిషం వేచియుండాలి. ఆయన రాజ్యము మీద తండ్రి అధికారమును ఉద్ఘాటించుటకు ఆయన ఇలా చేశాడు. అయితే తండ్రి దైవకృత కార్యములు నిర్ణయించుచుండగా, పరిశుద్ధాత్ముడు ఆ ఉత్తర్వులను అమలు చేస్తాడు అని వేదాంతవేత్తలు సాధారణంగా గుర్తించారు. మత్తయి 10:20 మరియు లూకా 11:13 వంటి చోట్ల మనము దీనిని చూస్తాము. మరియు యోహాను 15:26, అపొస్తలుల కార్యములు 2:33; మరియు 1 పేతురు 1:2 వంటి చోట్ల సంబంధిత ఆలోచనలను మనం కనుగొంటాము.

ప్రకృతిలో దైవకృతమును గూర్చి మాట్లాడాము గనుక మానవాళిలో పరిశుద్ధాత్ముడు ఎలా కార్యము చేస్తున్నాడో ఇప్పుడు పరిగణిద్దాము.

## మానవాళి

మానవాళి సహజ ప్రపంచములో భాగముగా ఉన్నారు గనుక, ప్రకృతిని గూర్చి మనం చెప్పిన విషయాలు మనకు కూడా వర్తిస్తాయి. కీర్తనలు 135:6, 7లో మనము చూచునట్లుగా, దేవుడు మన పర్యావరణమును నిర్వహిస్తాడు మరియు పాలిస్తాడు. ద్వితీయోపదేశకాండము 7:13లో మనము చదువునట్లుగా, ఆయన మన ఆహార వనరులను మరియు మన పునరుత్పత్తి సాఫల్యతలను నియంత్రిస్తాడు. యోబు 33:4లో మనము చదువునట్లుగా, ఆయన ఆత్మ మన జీవితములకు మూలముగా ఉన్నది. మరియు ప్రపంచము యొక్క సహజ వ్యవస్థలను కొనసాగించుట ద్వారా ఆయన దీనిని చేయడు. మనము చూడబోతున్నట్లుగా, ప్రత్యక్షంగా మన పరిస్థితులను, మన శరీరములను, మరియు మన మనసులను ప్రభావితం చేయుట ద్వారా కూడా ఆయన మానవాళిని పాలిస్తాడు.

పరిశుద్ధాత్ముడు దైవికంగా ప్రపంచమును పాలించేడప్పుడు, ఆయన మానవులను అనేక విధాలుగా ప్రభావితం చేస్తాడు. మరియు ఇది కొన్నిసార్లు క్రైస్తవులను కలవరపెడుతుంది, లేదా రోషముగలవారిగా చేస్తుంది. ఆయన మన ఇష్టమును ఉల్లంఘిస్తున్నాడని, లేదా ఆలోచించి పాప కార్యములు చేయుటకు మనలను నెట్టుచున్నాడని మనం చింతిస్తాము. కొన్నిసార్లు ఆయన మనలను బాధించినప్పుడు ఆయన తప్పు చేశాడు అని మనం ఆయనను నిందిస్తాము. కాబట్టి, మనము మొదటిగా మనసులో ఉంచుకొనవలసిన విషయం ఏమిటంటే పరిశుద్ధాత్ముడు ఎన్నడును పాపము చేయడు. ఆయన మనలను దుర్వినియోగపరచడు లేదా నిందించడు. మరియు మనము జ్ఞాపకముంచుకొనవలసిన రెండవ విషయం



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

ఏమిటంటే విశ్వాసుల యొక్క తుది ప్రయోజనము కొరకే ఆయన ఎల్లప్పుడు పని చేస్తున్నాడు. జీవితము ఇప్పుడు బాధాకరముగా ఉంటుంది. అయితే మనం భరించే ప్రతి బాధ తుది ఆశీర్వాదములకు కారణమౌతుంది. ఇప్పుడు, వివిధ వేదాంతపరమైన సాంప్రదాయములు ఈ ఆలోచనలను వివిధ మార్గములలో పునరుద్ధరించాయి. అయితే పరిశుద్ధాత్ముని యొక్క దైవకృత కార్యము ఎల్లప్పుడు ఆత్మయంత మంచిదిగాను మరియు పవిత్రమైనదిగాను ఉంది అని బైబిలు విశ్వాసులందరూ ధృవీకరించాలి.

అపొస్తులుల కార్యములు 17:24-26లో దైవకృతము యొక్క పరిధిని పౌలు ఎలా సంగ్రహించాడో చూడండి:

> జగత్తును అందలి సమస్తమును నిర్మించిన దేవుడు...అందరకిని జీవమును ఊపిరిని సమస్తమును దయచేయువాడు... నిర్ణయకాలమును వారి నివాసస్థలముయొక్క పొలిమేరలను ఏర్పరచెను (అపొస్తులుల కార్యములు 17:24-26).

మనకు జీవము మరియు ఊపిరి అనుగ్రహించువాడు దేవుడే అని అతడు మాట్లాడాడు గనుక పౌలు మనసులో పరిశుద్ధాత్ముడు ఉన్నట్లు తెలుస్తుంది. మరియు ఆత్మ యొక్క దైవకృత కార్యములో మనకున్న వాటినన్నిటిని అనుగ్రహించుట, మరియు మనం నివాసము చేసే పొలిమేరలను నిర్ణయకాలములను ఏర్పాటు చేయుట కూడా భాగమై ఉన్నవని అతడు సూచించాడు.

ప్రపంచములో మనం జీవించగలిగేంత వరకు మాత్రమే పరిశుద్ధాత్ముడు దానిని నిర్వహించడు. వాస్తవానికి, మన జీవిత పరిస్థితులను, ఒక విధముగా, మనము తీసుకొనే నిర్ణయములను ఆయన నియంత్రిస్తాడు. వాస్తవంగా చెప్పాలంటే, లేఖనములో కనిపించే అద్భుతకార్యములను మరియు పునరుత్థానమును ధృవీకరించిన ప్రతిసారి పరిశుద్ధాత్ముని యొక్క ఈ కోణమును మనం గుర్తిస్తాము. మరియు మనము ప్రార్థన చేయునప్పుడు, దేవుడు మన పరిస్థితులను, మన ఆరోగ్యమును, మన జీవితకాలమును, మరియు మన మనసులను, మన ఆత్మలను మార్చుటకు ఇష్టపడేవాడు మరియు మార్చే శక్తిగలవాడు అని నమ్మినప్పుడు ఆత్మ యొక్క దైవకృతమును మన జీవితములలో మనం హత్తుకుంటాము.

మానవుల జీవితములను పాలించే పరిశుద్ధాత్ముని యొక్క కొన్ని తీవ్రమైన ఉదాహరణలను లేఖనము నమోదుచేస్తుంది. ఉదాహరణకు, ద్వితీయోపదేశకాండము 2:30, 31లో, దేవుడు హెష్బోను రాజైన సీహోను మనస్సును కఠినపరచి అతని హృదయమునకు తెగింపు కలుగజేసెను అని మోషే బోధించాడు. మరియు ఇశ్రాయేలీయులు సీహోనును అతని సేనను ఓడించుటకు, మరియు తమ దేశము ఇశ్రాయేలీయుల నియంత్రణలోకి వచ్చుటకు ఆయన ఇలా చేశాడు.

మరియు నిర్గమకాండము 10:20, 27 మరియు 11:10లో, దేవుడు ఫరో హృదయమును కఠినపరచాడు, కాబట్టి అతడు ఇశ్రాయేలీయులను బానిసత్వం నుండి విడిపించలేదు. తత్ఫలితంగా, ఫరో మరియు అతని ప్రజలు చీకటి మరియు జ్యేష్టుల మరణము అను తెగుళ్లకు గురైయ్యారు.

కీర్తనలు 135:6-12 ఈ విధంగా సీహోను, ఫరో మరియు ఇతర రాజులమీద ఆత్మ యొక్క దైవిక నియంత్రణను జ్ఞాపకం చేస్తుంది:

> ఆకాశమందును...ఆయన తనకిష్టమైనదంతయు జరిగించువాడు... ఐగుప్తులో మనుష్యుల తొలిచూలులను పశువుల తొలి చూలులను ఆయన హతముచేసెను... అనేకులైన అన్యజనులను బలిష్ఠులైన రాజులను ఆయన హతము చేసినవాడు. అమోరీయుల రాజైన ఓగును హతముచేసెను కనాను రాజ్యములన్నిటిని పాడుచేసెను. ఆయన వారి దేశమును స్వాస్థ్యముగాను ఇశ్రాయేలీయులైన తన ప్రజలకు స్వాస్థ్యముగాను అప్పగించెను (కీర్తనలు 135:6-12).

దేవుడు తనకు ఇష్టమైన దానిని చేస్తాడు అనే పరిశీలన చాలాసార్లు లేఖనములో ఉంది, ఎల్లప్పుడు దేవుడు మానవ చరిత్రను ఎత్తిపట్టుకుంటాడు మరియు నిర్దేశిస్తాడు అని ధృవీకరిస్తుంది.

ఒక ఉదాహరణగా, దానియేలు 4లో, దేవుడు బబులోను రాజైన నెబుకద్నెజరు యొక్క రాజరిక అధికారమును మరియు అతని బుద్ధి తీసివేయుట ద్వారా అతనిని శిక్షించాడు. నెబుకద్నెజరు నిర్ణయకాలము వరకు జంతువుల మధ్య నివసించి గడ్డి మేశాడు. అప్పుడు, దేవుడు తన బుద్ధిని మరియు సింహాసనమును తిరిగి అతనికి ఇచ్చాడు. మరియు క్రొత్తగా వచ్చిన అతని యొక్క విధేయతలో, నెబుకద్నెజరు దేవుని యొక్క దైవిక శక్తిని ప్రతిబింబించాడు. దానియేలు 4:35లో నెబుకద్నెజరు ఏమి చెప్పాడో వినండి:

> ఆయన పరలోక సేనయెడలను భూనివాసులయెడలను తన చిత్తము చొప్పున జరిగించువాడు; ఆయన చేయి పట్టుకొని నీవేమి చేయుచున్నావని ఆయనతో చెప్పుటకు ఎవడును సమర్థుడుకాడు (దానియేలు 4:35).

కీర్తనలు 135లో వలనే, దేవుడు ఆయనకు ఇష్టమైనదానిని చేస్తాడు అని నెబుకద్నెజరు గ్రహించాడు. ఆయన తన ఉద్దేశ్యములను నెరవేర్చుకొనుటకు మానవుల నిర్ణయములను మరియు కార్యములను ఉపయోగించుకుంటాడు. లేదా కీర్తనలు 33:10-11లో మనము ఈ విధముగా చదువుతాము:

> అన్యజనముల ఆలోచనలను యెహోవా వ్యర్థపరచును... యెహోవా ఆలోచన సదాకాలము నిలుచును (కీర్తనలు 33:10-11).

> సాధారణ దైవకృతములో, ప్రపంచములోని ప్రభుత్వము లేదా రాజులు లేదా రాకుమారులు లేదా దేశముల వంటి వాటిలో పరిశుద్ధాత్ముని యొక్క పనిని గూర్చి మనం ఆలోచన చేయునప్పుడు, లోకములోని చెడును శిక్షించి మంచిని చేయుటకు ప్రభుత్వము నియమించబడింది అని రోమీయులకు 13 మనకు చెబుతుందని మనం

> జ్ఞాపకముంచుకోవాలి...అయితే ప్రభుత్వములు, రాజులు మరియు దేశములలో పరిశుద్ధాత్ముని యొక్క పనిని గూర్చి మనము జ్ఞాపకం ఉంచుకోవలసిన అతి ప్రాముఖ్యమైన విషయం ఏమిటంటే నూతన సృష్టిని పాలించుటకు దేవుడు నియమించే రాజైన మెస్సీయను గూర్చి బైబిలు ఏమి చెబుతుంది. యెషయా 11:2 యెహోవా ఆత్మ ఆయన మీద ఉన్నట్లు...ఆయనకు జ్ఞానాత్మ ఉన్నట్లు ఆయనను గూర్చి మాట్లాడుతుంది. ఆయనకు జ్ఞానవివేకములకు ఆధారమగు ఆత్మ, ఆలోచన బలములకు ఆధారమగు ఆత్మ, మరియు తెలివిని యెహోవాయెడల భయభక్తులను పుట్టించు ఆత్మ ఉన్నవి. మరియు గొప్ప మెస్సీయకు దేవుని ఆత్మ ఉన్నది గనుక, ఆయన చెడును నిరోధించుట మాత్రమే కాదుగాని మంచిని ప్రోత్సహిస్తాడు. నూతన సృష్టియంతటా ఆయన నీతిని ప్రోత్సహిస్తాడు. కాబట్టి, రాజకీయాలు మరియు రాజకీయనాయకుల విషయములో ఆత్మ కార్యమును గూర్చి మనం ఆలోచించినప్పుడు, అవిశ్వాసులైన రాజకీయనాయకులలో ఆయన దుర్మార్గతను కట్టడిచేయు ఒక సాధారణ అర్థంలో మనం ఆలోచించవచ్చు, ప్రత్యేకంగా, ఆ విషయానికొస్తే విశ్వాసులైన రాజకీయనాయకుల విషయములో కూడా ఆయన ఇదే చేస్తాడు అని భావించవచ్చు, తద్వారా వారు కూడా దుర్మార్గతను ఖండించువారుగా మరియు మంచిని పెంపొందించువారుగా అవ్వగలరు. కానీ ఈ మాట యొక్క ప్రధానమైన భావము ఏమంటే పరిశుద్ధాత్ముడు మెస్సీయ మీద కుమ్మరించబడ్డాడు తద్వారా ఈ భూమి యొక్క ఒక మూల నుండి మరొక మూల వరకు ఆయన నీతిని స్థాపిస్తాడు.
>
> — డా. రిచార్డ్ ఎల్. ప్రాట్, జు.

మానవాళిని పాలించే దేవుని దైవకృత పాలన రాజులను రాజ్యాలను మించి ప్రతి మానవునికి విస్తరించింది మరియు మన జీవితములలో ప్రతి కోణముకు విస్తరించింది. మరియు దేవుడు మన పరిస్థితులను ప్రభావితం చేసినట్లుగానే, ఆయన మన హృదయములను మరియు మనసులను కూడా పాలిస్తాడు. రాజ్య నాయకులలో ఇది ఎలా జరుగుతుందో మనము ఇప్పటికే చూశాము. మరియు ప్రతి ఒక్కరి విషయంలో కూడా ఇదే జరుగుతుంది. కీర్తనలు 33:13-15లో ఏమి చెప్పబడిందో వినండి:

> యెహోవా ఆకాశములోనుండి కనిపెట్టుచున్నాడు ఆయన నరులందరిని దృష్టించుచున్నాడు... ఆయన వారందరి హృదయములను ఏకరీతిగా నిర్మించినవాడు వారి క్రియలన్నియు విచారించువాడు వారిని దర్శించువాడు (కీర్తనలు 33:13-15).

ఆయన దైవకృతములో, ఆత్మ మానవులందరి హృదయములను రూపించువాడుగా ఉన్నాడు. ఆయన మన ఆప్యాయతలను, నమ్మకములను, నిబద్ధతలను, మరియు ఆశలను-మనము ఎవరము మరియు ఏమి చేస్తాము అను విషయముకు సంబంధించిన ప్రతిదానిని కూడా మలచువానిగా ఉన్నాడు.

మానవాళి యొక్క విస్తృత కోణములో, పరిశుద్ధాత్ముని యొక్క దైవకృత కార్యము కొన్నిసార్లు భయంకరమైన దైవ తీర్పును అమలు చేసేదిగా ఉంటుంది. మరల, నోవహు దినములలోని భూగోళ జలప్రళయం, లేదా ఐగుప్తులో తెగుళ్లను గూర్చి మనం ఆలోచించవచ్చును. మరియు ఆయన యొక్క ఇతర అనేక కార్యములు సాపేక్షంగా అవిశ్వాసులకు వినాశనకరమైనవిగా ఉంటాయి. పశ్చాత్తాపము చెందకుండ మరియు రక్షించబడకుండా ఉండుటకు దుర్మార్గుల హృదయములను మరియు మనసులను పునరుద్ధరించడానికి దేవుడు నిరాకరించినట్లు ద్వితీయోపదేశకాండము 29:4, యెషయా 6:9, 10, యోహాను 12:37-41, మరియు రోమీయులకు 11:8 మాట్లాడతాయి. మరియు రోమీయులకు 1:24-28లో పౌలు దుర్మార్గుల తీర్పును గూర్చి మాట్లాడిన విధానమును వినండి:

> వారు తమ హృదయముల దురాశ లను అనుసరించి, తమ శరీరములను పరస్పరము అవమాన పరచుకొనునట్లు దేవుడు వారిని అపవిత్రతకు అప్పగించెను…. మరియు వారు తమ మనస్సులో దేవునికి చోటియ్య నొల్లకపోయిరి గనుక చేయరాని కార్యములు చేయుటకు దేవుడు భ్రష్ట మనస్సుకు వారినప్పగించెను (రోమీయులకు 1:24-28).

దైవికమైన దైవకృతము పాపులను భయపెట్టేదిగా ఉంది. అంటే దుష్టులను శిక్షించుటకు దేవుడు తీర్పు దినము వరకు వేచియుండడు. మరియు రాబోవుచున్న తీర్పు ఏవిధమైనదో అది తెలియపరుస్తుంది. అయితే అదేవిధంగా, దేవుడు తన ప్రజలను ఆశీర్వదించుటకు అంత్యదినమువరకు వేచియుండడు అని కూడా అర్థమిస్తుంది. మన అవసరతలను పట్టించుకొనుచు మరియు మన జీవితములను రక్షించుకొనుటతో పాటుగా, ఆయన మన హృదయములలో మరియు మనసులలో కార్యము చేసి మనలను విధేయులుగా చేస్తాడు. ఫిలిప్పీయులకు 2:13లో పౌలు ఈ విధంగా వ్రాశాడు:

> ఎందుకనగా మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధి కలుగజేసికొనుటకును, తన దయాసంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే (ఫిలిప్పీయులకు 2:13).

విశ్వాసులు మరియు అవిశ్వాసులలో పరిశుద్ధాత్ముని యొక్క దైవకృత కార్యమును గూర్చిన ఈ అవగాహన ఇతర అనేకమైన పాత నిబంధన వాక్యభాగములలో కనిపిస్తుంది. యెషయా 29:16, మరియు 45:9, మరియు యిర్మీయా 18:1-19లో, దేవుడు కుమ్మరిగాను మరియు మానవులను మంటిగాను

సూచించాడు. మరియు ప్రతిదానిలో, కుమ్మరి తాను అనుకున్నది చేయుటకు హక్కు కలిగినవానిగా ఉన్నాడు అని లేఖనము సూచిస్తుంది. ఈ చిత్రమును ఉపయోగిస్తూ, రోమీయులకు 9:18-21లో ఈ విధంగా వ్రాసినప్పుడు, దైవకృతమును గూర్చిన ఈ కోణమును పౌలు సంగ్రహించాడు,

> కావున ఆయన ఎవనిని కనికరింప గోరునో వానిని కనికరించును; ఎవని కఠినపరచ గోరునో వాని కఠినపరచును అట్లయితే ఆయన చిత్తమును ఎదిరించిన వాడెవడు? ఆయన ఇకను నేరముమోపనేల అని నీవు నాతో చెప్పుదువు. అవును గాని ఓ మనుష్యుడా, దేవునికి ఎదురు చెప్పుటకు నీ వెవడవు? నన్నెందు కీలాగు చేసితివని రూపింపబడినది రూపించినవానితో చెప్పునా? ఒక ముద్దలోనుండియే యొక ఘటము ఘనతకును ఒకటి ఘనహీనతకును చేయుటకు మంటిమీద కుమ్మరివానికి అధికారము లేదా? రోమీయులకు (9:18-21).

ఇక్కడ, మంటిమీద కుమ్మరికి ఉన్న అధికారము ప్రజల హృదయములను కఠినపరచి, ఆయనను వ్యతిరేకించునట్లు చేయుటకు మరియు ఆయన తీర్పులోకి వచ్చుటకు కూడా విస్తరించింది.

మనము చెప్పినట్లుగా, వివిధ వేదాంతపరమైన సాంప్రదాయములు ఆత్మ యొక్క కార్యమును వివిధ రకాలుగా అర్థం చేసుకుంటాయి. ప్రజలను క్రీస్తునందు విశ్వాసములోకి నడుపుటకు పరిశుద్ధాత్ముడు చేయు దైవకృత కార్యమును గమనించండి. మారుమనస్సు కలిగించు ఆత్మ యొక్క కార్యమును రెండు దారులలో లేదా మార్గములలో మనం ఉదహరించవచ్చు. ఒక మార్గము క్రీస్తును రక్షకునిగా అంగీకరించుటను సూచిస్తుంది. మరొకటి ఆయనను తిరస్కరించుటను సూచిస్తుంది. పరిశుద్ధాత్ముడు ప్రజలను సువార్తను మరియు ఈ నిర్ణయమును ఎదుర్కొనేలా చేస్తాడు అని ఇవాంజెలికల్ క్రైస్తవులందరు అంగీకరిస్తారు. అయితే ఈ ప్రక్రియలో ఆత్మ పోషించు పాత్రకు సంబంధించి కనీసం మూడు ప్రధానమైన దృక్పథాలు ఉన్నాయి.

మొదటిగా, మానవులకు రక్షణ మార్గమును లేదా నాశన మార్గమును ఎన్నుకొనే సామర్థ్యం ఉంది అని కొన్ని వేదాంతపరమైన సాంప్రదాయములు నమ్ముతాయి. ఈ కోణములో, ఆత్మ యొక్క దైవకృత కార్యము మనలను సువార్తను ఎదుర్కొనేలా చేయుట మీద దృష్టిపెడుతుంది.

పరిశుద్ధాత్ముడు మన జీవితములను అదుపు చేయగలడు అని రెండవ దృక్పథము అంగీకరిస్తుంది. అయితే పతనమైన మానవులు సువార్తను భావార్థకంగా స్వీకరించే సామర్థ్యమును కోల్పోయారు అని కూడా ఇది నమ్ముతుంది. మన పతనమైన స్థితిలో, మనమెల్లప్పుడు పతన మార్గమునే ఎన్నుకుంటాము. కాబట్టి, ఈ దృక్పథములో, మనలను రక్షణ మార్గము ఎన్నుకొనేటట్లు చేయు “మునుపటి కృప,” లేదా రక్షించు విశ్వాసముకు ముందు ఉండే కృపను, పరిశుద్ధాత్ముడు అనుగ్రహిస్తాడు. మనము ఈ కృపను స్వీకరించిన తరువాత, రెండు మార్గములు మన ముందు తెరువబడి ఉంటాయి, మనము క్రీస్తును స్వీకరించవచ్చు లేదా తిరస్కరించవచ్చు.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

జీవితమును ఎన్నుకొనే సామర్థ్యమును మనము కోల్పోయాము గనుక పరిశుద్ధాత్ముడు మనలను సువార్తను ఎదుర్కొనేల చేశాడు అను విషయమును మూడవ ప్రధాన అభిప్రాయం అంగీకరిస్తుంది. అయితే, ఈ దృక్పథములో, పరిశుద్ధాత్ముడు తాను రక్షించడానికి ఎన్నుకొనిన వారికి "తిరుగులేని కృప"ను అనుగ్రహిస్తాడు. ఈ కృప మనలను రక్షణ మార్గమును ఎన్నుకొనేలా మాత్రమే చేయదుగాని, మనము చేయునట్లు *నిర్ధారిస్తుంది.*

స్పష్టంగా చెప్పాలంటే, ఈ దృక్పథముల మధ్య ముఖ్యమైన విభేదములు ఉన్నాయి. అయినను, మానవుల మీద, మరియు కొంతవరకు మనము తీసుకొనే నిర్ణయముల మీద పరిశుద్ధాత్ముడు ప్రభావం చూపుతాడని ఈ మూడు ధృవీకరిస్తాయి.

> దేవునికి వ్యతిరేకముగా ఉన్న ప్రజలతో నిండిన లోకములోని జీవులలో పరిశుద్ధాత్ముని యొక్క ముఖ్యమైన పరిచర్యను యేసు ఉద్ఘాటించాడు. దేవుని యెడల శత్రుత్వముతో ఉన్న వ్యక్తులను-అవిశ్వాసులను-ఒప్పించడానికి ఆత్మ పనిచేస్తున్నాడు, వారి అపరాధభావనను చూపడానికి, పాపము, స్వనీతి మరియు లోకపరమైన తీర్పు విషయములో వారు ఎక్కడ తప్పు చేస్తున్నారో చూపుటకు ఆత్మ పనిచేస్తున్నాడు. అనగా, అవిశ్వాసులు తమ రక్షణకు ఏకైక నిరీక్షణయైయున్న యేసుక్రీస్తునందు ఎన్నడూ విశ్వసించలేదని అర్థం చేసికొనునట్లు ఆత్మ వారికి సహాయం చేస్తున్నాడు. అవిశ్వాసులైనవారు అనేకులు రక్షణ కొరకు అనుగ్రహమును పొందుటకు లేదా దేవుని ప్రేమను సంపాదించుకొనుటకు తమ స్వనీతిపై ఆధారపడుతున్నారు, కానీ అది ఎప్పటికీ సాధ్యం కాదు అనే సత్యమును ఆత్మ చూపుతున్నాడు... కాబట్టి, అవిశ్వాసుల దైవికమైన కలవరపాటు విషయములో, వారు తమ పాపములోనే ఉన్నారని చూపుటలో, వారు స్వనీతిపరులని చూపుటలో, వారు ఈ లోకసంబంధమైన తీర్పులోనే ఉన్నారని చూపుటలో మరియు ఇదంతయు తప్పు అని చూపు పనిలో ఆత్మ ఉన్నాడు. మరియు వారు యేసుక్రీస్తును హత్తుకొనునట్లు చేయుటకు ఆయన వారిని బలవంతముచేస్తూ, ప్రేరేపిస్తూ ఉన్నాడు... కాబట్టి, అవిశ్వాసులు ఒప్పింపబడి, తిరిగి జన్మించునట్లుగా వారి జీవితములలో ఆత్మ శక్తివంతంగా పనిచేస్తూ ఉన్నాడు.
>
> — డా. గ్రెగ్ ఆర్. ఎల్లిసన్

సృష్టి మరియు దైవకృతము దృష్ట్యా లోకములో పరిశుద్ధాత్ముని యొక్క పనిని చూశాము గనుక, ప్రత్యక్షతను చూచుటకు మనం సిద్ధంగా ఉన్నాము.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

# ప్రత్యక్షత

ప్రత్యక్షతను గూర్చి వివరించడానికి అనేకమైన మార్గములు ఉన్నాయి. అయితే సాధారణంగా, మనము ఏమి చెప్పగలము అంటే:

**ఇది దేవుడు తననుతాను మానవులకు కనుపరచుకొనుట అయ్యియున్నది.**

ప్రత్యక్షత సాధారణంగా దైవకృతము యొక్క ఉపవర్గముగా ఉన్నది ఎందుకంటే ఇది సాధారణంగా పరిశుద్ధాత్ముడు సృష్టిని, మరియు ప్రత్యేకముగా మానవులను పాలించే విధానంలో భాగంగా ఉంది. మరియు ప్రత్యక్షత అనేక రూపములను తీసుకుంటుంది. మనము సృష్టిని పరిశీలించుట ద్వారా దేవుని గూర్చి తెలుసుకోగలము. మనలోను మరియు ఇతర ప్రజలలోను ఆయన లక్షణములు ప్రతిబింబించుటను మనం చూస్తాము. ఆయన దేవదూతలను, లేదా మానవులైన సువార్తికులను మరియు బోధకులను పంపగలడు. ఆయన దర్శనములను, స్వరములను మరియు కలలను ఇవ్వగలడు. ఆయన తన మాటను మనకు లేఖనములో ఇచ్చాడు. మరియు లేఖనమును అనువదించి మరియు అనువర్తించుటలో మనకు సహాయముగా అంతరంగ నడిపింపు మరియు వెలిగింపు ద్వారా ఆయన మనతో మాట్లాడతాడు.

ప్రత్యక్షత అను పరిశుద్ధాత్ముని పనిని గూర్చి రెండు భాగములుగా మనము చర్చిద్దాము. మొదటిగా, ప్రత్యక్షతను వ్వర్గీకరించుటకు కొన్ని వేదాంతనమూనాలను అన్వేషిద్దాము. మరియు రెండవదిగా, ప్రత్యక్షత యొక్క మూలముగా పరిశుద్ధాత్ముని పాత్రను గూర్చి బైబిలు ఏమి చెబుతుందో మనము పరిశీలిద్దాము. ప్రత్యక్షతను వర్గీకరించడానికి కొన్ని వేదాంతపరమైన నమూనాలను మొదటిగా చూద్దాము.

## నమూనాలు

పరిశుద్ధాత్ముడు అనుగ్రహించు ప్రత్యక్షతను వర్గీకరించడానికి వేదాంతవేత్తలు అనేక వ్యవస్థలను సృష్టించారు. అయితే ఈ పాఠంలో మన ఉద్దేశ్యముల కొరకు, మన చర్చను ఐదు సాధారణ నమూనాలకు పరిమితం చేద్దాము.

### సహజ మరియు అతీంద్రియ ప్రత్యక్షత

వేదాంతవేత్తలు చేసిన ఒక ఆరంభ వ్యత్యాసము ఏమనగా సహజ మరియు అతీంద్రియ ప్రత్యక్షతకు మధ్య వ్యత్యాసము. ఈ పాఠంలో, "సహజ ప్రత్యక్షత" అను పదమును లోకము మరియు దైవకృతము యొక్క సాధారణ పనుల ద్వారా వెలువడు దేవుని జ్ఞానమును సూచించుటకు మనము ఉపయోగించుదము. దీనిలో సృష్టిలోని ప్రతి జీవి, వస్తువు, పదార్థము మరియు సూత్రము ఉన్నాయి. ఉదాహరణకు, కీర్తనలు 19:1 సహజ ప్రత్యక్షతను గూర్చి ఇలా మాట్లాడుతుంది:

> ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది (కీర్తనలు 19:1).

భిన్నంగా, అతీంద్రియ ప్రత్యక్షత అనగా ప్రత్యక్షంగా దేవుని నుండి, లేదా ఆయన దూతల నుండి వెలువడే జ్ఞానము. ఇందులో, అద్భుతములు, ప్రవచనము, లేఖనము యొక్క ప్రేరణ, మరియు ప్రతి విధమైన జోక్యము మరియు దైవకృతము యొక్క పని ఉన్నాయి.

సహజ మరియు అతీంద్రియమైన ప్రత్యక్షతకు మధ్య వ్యత్యాసము దేవుడు అనేకమైన వివిధ ప్రత్యక్షతలను ఉపయోగిస్తాడు అని గుర్తిస్తుంది. సాధారణ విశ్వము, దేవదూతలు మరియు దయ్యముల యొక్క అసహజ స్థానము, మరియు మానవులతో ముఖాముఖిగా సంభాషించుట ఇందులో ఉన్నాయి. ఉనికిలో ఉన్నవన్నియు దేవుడు సృజించాడు గనుక, ప్రతియొక్కరు మరియు ప్రతిదీ ఆయనను గూర్చి ఎంతోకొంత వెల్లడిచేస్తాయి అని కూడా ఇది గుర్తిస్తుంది. అయినను, ప్రత్యక్షతలు అన్నియు అతీంద్రియమైనవి అనుదానిని నిర్లక్ష్యము చేయు బలహీనతను ఇది కలిగియుంది. సాధారణ లోకమును దేవుడు సృష్టించాడు, మరియు దానిని ఎత్తిపట్టుకొనుటకును మరియు పాలించుటకును దేవుని దైవకృతము మీద ఆధారపడుతుంది.

ప్రత్యక్షతలన్నిటికి పరిశుద్ధాత్ముడు ఆధారముగా ఉన్నాడు గనుక, సాధారణ మరియు అతీంద్రియ ప్రత్యక్షతల మధ్య కొనసాగింపును గూర్చి ఆలోచించుట సహాయకరముగా ఉంటుంది. ఉదాహరణకు, దేవుని నుండి ప్రత్యక్షంగా, వినబడునట్లుగా వచ్చు వాక్యము ఉన్నతముగా అతీంద్రియమైనది. ప్రేరేణ కలిగిన మానవ ప్రవక్త కొంచెం తక్కువ అతీంద్రియమైనవాడు. మరియు సాధారణ విశ్వములో దేవుని సృజనాత్మక హస్తమును పరిశీలించుట తక్కువ అతీంద్రియమైనదిగా ఉంది.

## విమోచనకరమైన మరియు విమోచనకరము-కాని ప్రత్యక్షత

ప్రత్యక్షతను గూర్చి వివరించుటకు కొన్నిసార్లు ఉపయోగించబడిన రెండవ వర్గము ఏమనగా విమోచనకరమైన మరియు విమోచనకరము-కాని ప్రత్యక్షత. విమోచనకరమైన ప్రత్యక్షత అనగా క్రీస్తు ద్వారా రక్షణను నెరవేర్చు ఉద్దేశ్యము కలిగిన దేవుని జ్ఞానము. ఉదాహరణకు, దేవుడు కరుణామయుడు మరియు క్షమించువాడు అను జ్ఞానము సాధారణంగా విమోచనకరమైనదిగా పరిగణించబడుతుంది ఎందుకంటే ఇది విమోచన కొరకు మానవాళి యొక్క అవసరతను సూచిస్తుంది. మనము ఎన్నడును పాపము చేయనట్లయితే, మనకు కరుణ మరియు క్షమాపణ అవసరము లేదు. అయితే విమోచనకరము-కాని ప్రత్యక్షత అనగా పాపమును లేదా విమోచనను పరిగణలోకి తీసుకొనని దేవుని జ్ఞానము. ఉదాహరణకు, దేవుడు సర్వశక్తివంతుడైన సృష్టికర్త అను జ్ఞానం విమోచనకరము-కానిది ఎందుకంటే ఇది మన పాపమును గూర్చిగాని లేదా విమోచన కొరకు మన అవసరతను గూర్చిగాని బోధించదు. మనం పాపులమై ఉన్నప్పటికీ దేవుని శక్తి ఎల్లప్పుడు ఒకేలా ఉంటుంది.

ఒక దృక్పథములో, అనేక విధములైన జ్ఞానములు విమోచనకరము-కానివిగా ఉన్నాయిగాని, మరొక దృక్పథములో విమోచనకరముగా ఉన్నవి. ఉదాహరణకు, దేవుని మహిమను గుర్తించుట — సాధారణంగా విమోచనకరము-కానిది — ఒక పాపిని పశ్చాత్తాపం వైపు నడిపించే వినయపూర్వకమైన అనుభవం కావచ్చు. అంతేకాక, విమోచనకరమైన జ్ఞానము పశ్చాత్తాపం పొందినవారికి మాత్రమే విమోచనకరమైనదిగా ఉంటుంది. పశ్చాత్తాపం పొందనివారికి, ఇది తదుపరి వచ్చు తీర్పుగా పనిచేస్తుంది. మత్తయి 11:21, మరియు యెషయా 6:9, 10 వంటి వాక్యభాగములలో దీనిని మనం చూస్తాము.

## సాధారణ మరియు ప్రత్యేకమైన ప్రత్యక్షత

అనేకమంది వేదాంతవేత్తలు ఉపయోగించు మూడవ వర్గము ఏమనగా సాధారణ మరియు ప్రత్యేకమైన ప్రత్యక్షత. సాధారణ మరియు ప్రత్యేకమైన ప్రత్యక్షతను వివిధ వేదాంతవేత్తలు వివిధ రకాలుగా నిర్వచించారు. కొందరు వేదాంతవేత్తలు తమ వ్యత్యాసమును ప్రత్యక్షత ఇవ్వబడిన మాధ్యమము మీద చూపించారు.

ఈ దృక్పథములో, సాధారణ ప్రత్యక్షత సహజ ప్రత్యక్షతకు సమానముగా ఉంటుంది ఎందుకంటే అది సహజ మాధ్యమము ద్వారా వస్తుంది. మరియు ప్రత్యేకమైన ప్రత్యక్షత అతీంద్రియమైన ప్రత్యక్షతకు సమానముగా ఉంటుంది ఎందుకంటే ఇది అతీంద్రియ లేదా అసహజ మాధ్యమము ద్వారా వస్తుంది.

ఇతర సంప్రదాయములలో, ప్రత్యక్షతను అందుకొనే శ్రోతల మీద దృష్టి ఉంటుంది. సాధారణ ప్రత్యక్షత సాధరణంగా మానవులను గూర్చి మాట్లాడుతుంది, తద్వారా ఇది అందరికి అందుబాటులో ఉంటుంది అయితే ప్రత్యేకమైన ప్రత్యక్షత ఎన్నుకొనబడిన కొందరికి మాత్రమే అందుబాటులో ఉంటుంది.

ప్రజలందరూ కూడా దేవుని యొద్ద నుండి ఒకే విధమైన ప్రత్యక్షతను పొందుకొనరు అని ఈ నమూనా సరిగానే గుర్తిస్తుంది ఎందుకంటే మన జీవితములలో, మన చరిత్రలో మరియు ప్రత్యక్షతను పొందుకొను మన సామర్థ్యములో కూడా వ్యత్యాసములు ఉన్నవి. ఉదాహరణకు, గ్రుడ్డివారు సాధరణ ప్రత్యక్షత యొక్క దృశ్యమును ప్రత్యక్షంగా చూడలేరు. మరియు లేఖనము వంటి కొన్ని ప్రత్యేకమైన ప్రత్యక్షతలు, ప్రతియొక్కరికి అనుగ్రహించబడుటకు ఉద్దేశించబడినవి.

ఈ వర్గములకు మరొక దృక్పథము సాధారణ మరియు ప్రత్యేక ప్రత్యక్షతల యొక్క విషయముల మధ్య వ్యత్యాసము చూపుతుంది. ఈ దృక్పథము విమోచనకరమైన మరియు విమోచనకరము-కాని ప్రత్యక్షతల వలె ఉంటుంది. ఈ దృక్పథములో, పాపము మరియు రక్షణతో నిమిత్తము లేకుండా సాధరణ ప్రత్యక్షత మానవులందరికీ ఉద్దేశించబడింది. అనుగుణంగా, ప్రత్యేకమైన ప్రత్యక్షత దేవుడు రక్షణను ఉద్దేశించిన పాపుల సమూహముకు ఇవ్వబడుతుంది.

రోమీయులకు 8:29, 30 మరియు ఎఫెసీయులకు 1:5, 11లో పౌలు రోమీయులకు బోధించినట్లుగా, దేవుడు రక్షణ నిమిత్తము కొందరిని ఎన్నుకున్నాడు అని గుర్తించు ప్రయోజనమును ఇది కలిగి ఉంటుంది. ఈ

ప్రజలను విశ్వాసములోకి నడిపించుటకు, క్రీస్తులో పరిపక్వతకు నడిపించుటకు ప్రత్యేక మెట్లను తీసుకోవాలనే దేవుని నిర్ణయము మీద కూడా ఇది దృష్టిపెడుతుంది. కాని దీనికి కొన్ని బలహీనతలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు, పాపులను ఖండించే ప్రత్యక్షత సాధారణమైన ప్రత్యక్షత కాదు, ఎందుకంటే ఇది పాపమును పరిగణలోకి తీసుకుంటుంది. మరియు ఇది ప్రత్యేకమైన ప్రత్యక్షత కాదు, ఎందుకంటే ఇది ఎవరినీ రక్షించుటకు ఉద్దేశించినది కాదు.

## క్రియ మరియు మాట ప్రత్యక్షత

పరిశుద్ధాత్ముని ప్రత్యక్షతను వర్గీకరించుటకు వేదాంతవేత్తలు ఉపయోగించే నాలుగవ నమూనా ఏమనగా క్రియ మరియు మాట ప్రత్యక్షత. క్రియ ప్రత్యక్షత అనగా దేవుడు తన కార్యములు మరియు క్రియల ద్వారా స్వయంగా తన్నుతాను ప్రత్యక్షపరచుకొనుట అయ్యున్నది. మరియు మాట ప్రత్యక్షత అనగా ప్రేరణ కలిగిన మాటల ద్వారా, మాట్లాడిన లేదా వ్రాసిన మాటల ద్వారా దేవుడు తన్నుతాను ప్రత్యక్షపరచుకొనుట అయ్యున్నది.

ఈ వ్యత్యాసము ఎల్లప్పుడు సహాయకరముగా ఉంటుంది ఎందుకంటే దేవుడు మాట్లాడుటకు ఉపయోగించు వివిధ పద్ధతులను ఇది ఉద్ఘాటిస్తుంది. దేవుని కార్యములను చూస్తూ ఆయనను గూర్చి మనము ఎంతో నేర్చుకోవచ్చు అని ఇది సరిగానే గుర్తిస్తుంది. దేవుని క్రియలు చాలావరకు అర్థం కానివిగా ఉంటాయి గనుక, ఇది ఆయన కార్యముల కంటే ఆయన మాటల స్పష్టతను నొక్కి చెబుతుంది.

అంతేకాక, ఆయన క్రియలకు మరియు మాటలకు మధ్య పరస్పరసంబంధమును చూచుటలో కూడా ఇది సహాయపడుతుంది — ఆయన క్రియలు కొన్నిసార్లు ఆయన మాటలను ఎలా నెరవేర్చుతాయి, మరియు ఆయన మాటలు కొన్నిసార్లు ఆయన క్రియలను ఎలా వివరిస్తాయి మరియు మొదలగునవి. ఉదాహరణకు, మార్కు 3:22లో దుష్టశక్తులు పట్టి పీడిస్తున్న ప్రజలను ఆయన దయ్యము శక్తితో స్వస్థపరచాడని యేసును నిందించారు. స్పష్టంగా చెప్పాలంటే, అది వాస్తవము కాదు. ఆయన దానిని దేవుని శక్తి ద్వారా చేశాడు. మరియు సాతాను మీద పరిశుద్ధాత్మునికి ఉన్న శక్తిని క్రియ ప్రత్యక్షపరుస్తుంది. కాని ఆయన శ్రోతలు దానిని అర్థం చేసుకోలేదు. కాబట్టి, మార్కు 3:23-29లో యేసు యొక్క మాట ప్రత్యక్షత దయ్యములను విడిపించిన క్రియ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తుంది.

వాస్తవంగా చెప్పాలంటే, ప్రత్యక్షతను గూర్చిన ఈ దృక్పథములో లోపం ఏమిటంటే ఇది దేవుని యొక్క నాటకీయ, రక్షణ కార్యముల మీద మరియు వాటిని వివరించు మాటల మీద దృష్టిపెడుతుంది. ఈ కోణంలో, అంతగా గమనార్హం కాని ప్రత్యక్షతను, అనగా ఈ సహజ లోకములో ఐహిక పనులలో కనబడే వంటి ప్రత్యక్షతను ఇది తక్కువగా చేస్తున్నట్లు అనిపిస్తుంది.

## మధ్యవర్తిత్వ మరియు తక్షణ ప్రత్యక్షత

చివరిగా, ప్రత్యక్షతను వర్గీకరించుటకు ఉపయోగించే ఐదవ నమూనా మధ్యవర్తిత్వం మరియు తక్షణ ప్రత్యక్షత. మధ్యవర్తిత్వ ప్రత్యక్షత సృష్టి, లేదా ప్రవక్తయైన దూత లేదా లేఖనము వంటి ఒక విధమైన మాధ్యమము లేదా మార్గముల ద్వారా మన యొద్దకు వస్తుంది. మరియు తక్షణ ప్రత్యక్షత ఆయన ప్రజలందరిలో ఉంచిన దేవుని యొక్క సహజమైన జ్ఞానము వలె మనకు నేరుగా దేవుని నుండి వస్తుంది. ఇతర రకములైన తక్షణ ప్రత్యక్షతలలో "వెలిగింపబడుట" మరియు "అంతరంగ నడిపింపు" — లేఖనము తరచు పరిశుద్ధాత్ముని కార్యముకు ఆపాదించు జ్ఞానము లేదా అవగాహన యొక్క దైవిక బహుమానములు ఉన్నవి. దీనికి సంబంధించిన వాక్య భాగములను మనము 1 కొరింథీ 2:9-16, ఎఫెసీ 1:17; కొలస్సి 1:9; మరియు 1 యోహాను 2:27లో చూస్తాము.

మన జీవితములలో పరిశుద్ధాత్ముని యొక్క కదలికల యెడల సున్నితముగా ఉండుమని ఈ నమూనా మనకు జ్ఞాపకం చేస్తుంది. అయితే చాలామంది, వెలిగింపు మరియు అంతరంగ నడిపింపు మధ్య వ్యత్యాసమును మరియు సహజముగా వారికి కలుగు ఆలోచనలు మరియు భావనలను గుర్తించలేరు గనుక దీనిని సులభంగా దుర్వినియోగపరుస్తారు. మరియు ఇది కొన్ని ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తుతుంది. మన ఆలోచనలు, ఉద్రేకములు, దర్శనములు, స్వరములు, కలలు మరియు లేఖనము యొక్క మన అనువాదములకు మూలములను మనం ఎలా నిర్ణయించగలము? అవి పరిశుద్ధాత్ముని నుండి వచ్చినవి, లేక దేవాదూత నుండి వచ్చినవి గనుక నమ్మదగినవి అని మనం ఎలా తెలుసుకొనగలము? మనము మనలను మోసపరచుకొనుచున్నాము లేదా దయ్యములు మనలను మోసము చేస్తున్నాయి అని మనం ఎలా నిశ్చయత కలిగి ఉండగలము?

ప్రతి ప్రత్యక్షత, వెలిగింపు, అనువాదము మరియు సంప్రదాయము పరిశుద్ధాత్మ నుండి వచ్చినవి అని మనము అమాయకముగా నమ్మకూడదు అని అపొస్తలుల కార్యములు 17:11 మరియు 1 యోహాను 4:1 వంటి వాక్యభాగములు మనలను హెచ్చరిస్తాయి. వాస్తవానికి, అవి మనలను సందేహాస్పదముగా ఉండుమని మరియు అవి దేవుని లేఖనము ప్రకారము ఉన్నవా లేవా పరీక్షించి చూడుమని ప్రోత్సహిస్తాయి.

ప్రత్యక్షత యొక్క ఈ నమూనాలను మనసులో ఉంచుకొని, ప్రత్యక్షతకు పరిశుద్ధాత్ముడే మూలము అని మనం చూద్దాము.

## మూలము

ప్రత్యక్షతను గూర్చి వేదాంతపరమైన నమూనాలు సాధారణముగా పంచుకొను ఒక విషయం ఏమిటంటే ప్రత్యక్షతకు దేవుడే మూలము అని గుర్తించుట. ప్రత్యక్షతలన్నిటికి మూలము దేవుడే గనుక, ప్రత్యక్షతలన్నియు పరిపూర్ణంగా వాస్తవములే అయ్యున్నవి. మరియు ఇది వాస్తమైనది గనుక ఇది

అధికారమైనదిగా కూడా ఉంది. ఇది దేవునిని గూర్చి ఏమి బోధిస్తుందో నమ్మి మరియు ఇది వెల్లడిపరచే దేవునికి ప్రేమతో మరియు విధేయతతో స్పందించే విషయంలో ఇది బాధ్యత వహిస్తుంది. అయితే పరిశుద్ధాత్ముడు, ముఖ్యముగా, దేవునిని మనకు ప్రత్యక్షపరచుటలో ప్రత్యక్షంగా పాలుపొందాడు అని మనకు ఎలా తెలుస్తుంది?

> పరిశుద్ధాత్ముడు లేఖనములోని సంభాషణ చర్యకు రెండు వైపులా ఉన్నాడు, దేవుని నుండి సందేశము పంపడం మరియు అది ఉద్దేశించబడిన విధానంలో ఉపయోగించబడుటకు దేవుని ప్రజల మధ్యలో అంగీకరించబడినదా అని నిశ్చయత కలిగి ఉండుట. పంపబడువ వైపున, 2 పేతురు...దేవుని యొక్క పరిశుద్ధులు పరిశుద్ధాత్మచే నడిపింపబడ్డారు అని, దేవుడు వారి జీవిత అనుభవాలను, వారి విద్యను, సాహిత్య రూపకములను ఎరుగుటలో వారి సామర్థ్యములను మరియు చారిత్రిక సంభవములలో వారి పాలును వాడుకొని ఆ సంఘటనను గూర్చిన దేవుని విశదీకరణను వారికి తెలియజేసాడు: దేవుని వాక్యము ద్వారా. కాబట్టి పరిశుద్ధాత్ముడు ఈ దేవుని పరిశుద్ధులను ప్రేరేపించిన దానిని “ప్రేరణ సిద్ధాంతము” అని మనం పిలుస్తాము. అయితే పౌలు, 1 కొరింథీయులకు 2లో కొరింథీయులకు వ్రాస్తూ, స్వీకరించు వైపున, పరిశుద్ధాత్ముడు ఉండి, క్రీస్తు శరీరమునకు వరములను, బోధనా వరములను, వివేచనా వరమును ఇచ్చుటను గూర్చి మాట్లాడుతున్నాడు... తద్వారా సందేశమును విశదపరచబడుతుంది — ఆత్మీయ సత్యములు ఆత్మీయ విధములలోనే విశదపరచబడతాయి — తద్వారా ఆ సందేశం స్వీకరించబడి దేవుని ప్రజల పని నిమిత్తమైన సిద్ధపరచు ఉద్దేశమును నెరవేర్చునట్లు ఆయన వరములను ఇచ్చు విధానమును గూర్చి పౌలు మాట్లాడాడు. దానినే మనము “వెలిగించు సిద్ధాంతం” అని పిలుస్తాము, అనగా ఆత్మ దేవుని ప్రజలను వెలిగిస్తాడు మరియు వారికి వరములను ఇస్తాడు తద్వారా ఆత్మ యొక్క సందేశం, వాక్యము స్వీకరింపబడి దేవుడు ఉద్దేశించు విధానములో అది వాడబడుతుంది అయ్యున్నది.
>
> డా. గ్రేగ్ పెర్రీ

దేవుని పనియైన సృష్టి మరియు దైవకృతం ద్వారా ప్రత్యక్షత కనుపరచబడుతుందని లేఖనము ఎల్లప్పుడూ చెప్పుచున్నది. మరియు మనం చూచినట్లుగానే, ఈ దైవిక పనులన్నింటిలో పరిశుద్ధాత్మ ఒక ముఖ్యమైన పాత్ర పోషించుట కొనసాగించాడు. అంతేకాక, యోహాను 14:16; 1 కొరింథీ 2:4 మరియు ఎఫెసీ. 1:17 మరియు 3:5లో, అందరు దీనిని దేవునిని మనకు ప్రత్యక్షపరచే ఆత్మగా గుర్తించారు, మనం 1 కొరింథీ.

2:10లో నేర్చుకున్నట్లు దీనిలో “దేవుని మర్మములు” కూడా ఇమిడియున్నాయి. అందుచేత యోహాను 14:17, 15:26 మరియు 16:13లో యోహాను ఆయనను “సత్యస్వరూపియైన ఆత్మ” అని సంబోధించాడు. మరియు 1 యోహాను 5:6లో, యోహాను ఇలా కూడా చెప్పాడు:

> ఆత్మ సత్యము గనుక సాక్ష్యమిచ్చువాడు ఆత్మయే (1 యోహాను 5:6)

మనము ఈ పాఠంలో చూసిన ప్రత్యక్షత యొక్క ప్రతి విధమైన వర్గము పరిశుద్ధాత్ముడు మనకు అనుగ్రహించాడు అని లేఖనము సూచిస్తుంది. అయితే బైబిలు స్పష్టంగా ఆయనకు ఆపాదించు కొన్ని విధములైన ప్రత్యక్షతలను పరిగణించుట సహాయముగా ఉంటుంది. సమయము సంకుచితముగా ఉన్నందున వాటిలో మూడింటిని ఇప్పుడు ప్రస్తావించుదము. మొదటిగా, ముందు పాఠములో మనం చూసినట్లుగా, ప్రవచనానికి మరియు లేఖనము యొక్క ప్రేరణకు పరిశుద్ధాత్ముడు బాధ్యుడై యున్నాడు.

## ప్రవచనము మరియు లేఖనము యొక్క ప్రేరణ

ప్రవచనము మరియు లేఖనము యొక్క ఆత్మావేశము అనునవి అపొ. 1:16, 4:25, మరియు 28:25; ఎఫెసీ. 3:4, 5; మరియు హెబ్రీ. 9:8లో పేర్కొనబడినవి. అది 1 కొరింథీ. 14:1లో పేర్కొనబడిన ఆత్మీయ వరమైన ప్రవచనములో, మరియు యోహాను 14:26లో వివరించబడిన అపొస్తలుల ద్వారా చేయబడిన ఆత్మ యొక్క పరిచర్యలో కూడా కనిపిస్తుంది. మత్తయి 22:43, మార్కు 12:36, అపొ 1:16, అపొ 4:25, 2 తిమోతి 3:16, 17 వంటి వాక్యభాగాలలో, లేఖనముల గ్రంథకర్త పరిశుద్ధాత్మయై యున్నాడని పేర్కొనబడింది. ఒక ఉదాహరణగా, 2 పేతురు 1:20-21లో పేతురు వ్రాసిన మాటను జ్ఞాపకం చేసుకొనండి:

> ఒకడు తన ఊహనుబట్టి చెప్పుటవలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి (2 పేతురు 1:20-21).

> మన యొద్ద ఇప్పుడు ఉన్నట్లుగా లేఖనములను తీసుకొనివచ్చుటకు మానవ రచయితలు పరిశుద్ధాత్మునితో సంకర్షించారు అని బైబిలులో మనము చదువుతాము. ఇది సూచించబడిన వాక్యభాగములు ఇంకా చాలా ఉన్నాయి, అయితే బహుశా స్పష్టమైనది 2 పేతురు 1వ అధ్యాయములో కనిపిస్తుంది, అక్కడ పేతురు చీకటి గల చోటున వెలుగును గూర్చి మాట్లాడుతున్నాడు—దేవుని ప్రత్యక్షతను గూర్చి మాట్లాడుచున్నాడు— మరియు వచనము 21లో ఇలా కొనసాగించుచున్నాడు, “ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

> మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింప బడినవారై దేవుని మూలముగ పలికిరి." మానవుల మధ్య సంకర్షణను గూర్చి కొంత అక్కడ మనం చూస్తాము—మానవుడు కొనిపోబడ్డాడు— మరియు పరిశుద్ధాత్ముడు నడిపించేవానిగా ఉన్నాడు....మరియు లేఖనములో మనకు పరిపూర్ణంగా మానవుని మాటలు మరియు దైవిక మాటలు ఉన్నాయి తద్వారా దేవుడు ఐక్యము చేసుకొనుట ద్వారా మానవుడు వ్రాసిన మాటలు, మన ప్రయోజనము కొరకు ఆత్మతో నింపబడినవిగాను...ప్రేరేపించబడినవిగాను, సత్యమైనవిగాను అయ్యాయి.
>
> డా. సైమన్ వైబర్ట్

రెండవదిగా, పరిశుద్ధాత్ముడు ప్రత్యక్షంగా వెలిగింపు మరియు అంతరంగ నడిపింపుతో అనుసంధానించబడ్డాడు.

## వెలిగింపబడుట మరియు అంతరంగ నడిపింపు

తక్షణ ప్రత్యక్షత మీద మన చర్చలో మనము వెలిగింపు మరియు అంతరంగ నడిపింపును గూర్చి మాట్లాడాము. లేఖనములో ఈ బహుమానములు ఎల్లప్పుడు భిన్నమైనవి కానప్పటికీ, మనము వాటి మధ్య భిన్నత్వమును చూడగలము. "వెలిగింపు" అనగా ప్రాధమికముగా అభిజ్ఞాత్మకమైన జ్ఞానము లేదా గ్రహింపు అను దైవిక బహుమానము. అంతరంగ నడిపింపు అనగా జ్ఞానము లేక గ్రహింపుతో కూడిన దేవుని వరము, అది ప్రాథమికంగా ఆవేశ సంబంధమైనది లేక అంతఃకరణ ప్రవృత్తిగలదైయున్నది. 1 కొరింథీయులకు 2:9-16లో, ఆత్మ యొక్క వెలిగింపు మరియు అంతరంగ నడిపింపును గూర్చి దేవుని ప్రజల పట్ల ఆయన మనసు మరియు ఆలోచనలుగా పౌలు వివరించాడు. ఆత్మే దేవుడైయున్నాడు గనుక, దేవుని మనసు మరియు ఆలోచనలను గూర్చి ఆయనకు తెలుసు అని పౌలు చెప్పాడు. మరియు ఆయన దీనిని విశ్వాసులకు ప్రత్యక్షపరచాడు తద్వారా దేవుడు మనకనుగ్రహించు దయగల బహుమతిని మనం అర్థం చేసుకొనవచ్చును.

వాస్తవంగా చెప్పాలంటే, సృష్టి మరియు లేఖనము వంటి ఇతర అనేక మాధ్యమముల ద్వారా దేవుని గూర్చి మనం నేర్చుకోవచ్చును. అయితే 1 మరియు 2 కొరింథీలో, పరిశుద్ధాత్ముడు విశ్వాసులకు జ్ఞానమును మరియు అంతర్దృష్టిని అనుగ్రహిస్తాడు అని పౌలు సూచించాడు, ఇది ఆత్మ యొక్క ఇతర ప్రత్యక్షతను ఖచ్చితంగా అర్థం చేసుకొనుటకు మనకు సహాయపడుతుంది. దేవుని వాక్యమును మాట్లాడు లేదా అనువదించు అపొస్తలులు కలిగిన అదే అధికారము మనకు ఉంది అని దీని అర్థం కాదు. భిన్నంగా , యోహాను 14:26, మరియు ఎఫెసీయులకు 3:3-5 వంటి వాక్యభాగములు, అపొస్తలులకును మరియు ప్రవక్తలకును ఒక ప్రత్యేకమైన అధికారము మరియు అంతర్దృష్టి ఉంది అని వెల్లడిచేస్తాయి. అయినను, అంతరంగ నడిపింపు మరియు వెలిగింపు ద్వారా ఆత్మ తన ప్రత్యక్షతను గూర్చి మనకు అభిజ్ఞా మరియు

భావోద్వేగ జ్ఞానమును ఇస్తాడు. ఎఫెసీయులకు 1:17-18లో ఇలాటిదే మనము చూస్తాము, అక్కడ పౌలు ఇలా వ్రాశాడు:

> మీ మనో నేత్రములు వెలిగింపబడినందున...మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క దేవుడైన మహిమ స్వరూపియగు తండ్రి, తన్ను తెలిసికొనుటయందు మీకు జ్ఞానమును ప్రత్యక్షతయునుగల మనస్సు అనుగ్రహించునట్లు, నేను నా ప్రార్థనలయందు మిమ్మునుగూర్చి విజ్ఞాపన చేయుచున్నాను (ఎఫెసీ 1:17-19).

ఈ వాక్యభాగములో, దేవునిని బాగా యెరుగు నిమిత్తము, పరిశుద్ధాత్ముడు మనలను వెలిగిస్తాడు అని మరియు మన హృదయములను వెలిగించుటకు అంతరంగ నడిపింపును కలిగిస్తాడని పౌలు సూచించాడు. ఈ ఆలోచనను మనము కొలస్సయులకు 1:9; మరియు 1 యోహాను 2:27లో కూడా చూస్తాము.

మూడవదిగా, పరిశుద్ధాత్మతో అనుసంధానముగా ఉన్న మరొక తీవ్రమైన సాధారణ ప్రత్యక్షత రకము ఏదనగా అద్భుతాలు, సూచకక్రియలు మరియు మహాత్కార్యములు.

## అద్భుతములు, సూచకక్రియలు మరియు మహాత్కార్యములు

లేఖనములో, అద్భుతములు, సూచకక్రియలు మరియు మహత్కార్యములు పరిశుద్ధాత్ముడు చేసిన సాధారణమైన కార్యములుగా ఉన్నాయి. రోమీయులకు 15:19; 1 కొరింథీయులకు 12:7-11; మరియు గలతీయులకు 3:5తో సహా అనేక వాక్యభాగములలో లేఖనము ఈ కార్యములను పరిశుద్ధాత్మునికి ఆపాదిస్తుంది. మరియు పాత మరియు క్రొత్త నిబంధనలలో, ఆయన పేరుతో ప్రస్తావించబడనప్పటికీ, ఈ సాధారణమైన కార్యములన్నిటికి మూలముగా ఉన్న శక్తి ఆత్మయైయున్నాడు అని చూచుటలో ఇది మనకు సహాయపడుతుంది. అంతేకాకుండ, ఈ అద్భుతములు, సూచకక్రియలు మరియు మహాత్కార్యముల యొక్క ఉద్దేశ్యము ఏమిటంటే మానవులకు — ప్రత్యేకముగా అవిశ్వాసులైన మానవులకు — దేవుని వాక్యమును నిశ్చయపరచుట అని బైబిలు సూచిస్తుంది. హెబ్రీయులకు 2:4లో మనము ఇలా చదువుతాము:

> దేవుడు తన చిత్తానుసారముగా సూచకక్రియలచేతను, మహత్కార్య ములచేతను, నానావిధములైన అద్భుతములచేతను, వివిధములైన పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహించుటచేతను, వారితో కూడ సాక్ష్యమిచ్చుచుండెను... (హెబ్రీయులకు 2:4).

ఇక్కడ మనము నేర్చుకొనునట్లుగా, పరిశుద్ధాత్ముడు అద్భుతములను, సూచకక్రియలను మరియు మహాత్కార్యములను సువార్తకు సాక్ష్యమిచ్చే ప్రత్యక్షతలుగా అనుగ్రహించాడు.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

పాత మరియు క్రొత్త నిబంధనలు రెండు కూడా అద్భుతములు, సూచకక్రియలు మరియు మహాత్కార్యముల యొక్క ప్రత్యక్షతా కార్యమును ధృవీకరిస్తాయి. ఉదాహరణకు, నిర్గమకాండము 4లో, మోషే కర్రను సర్పముగా మార్చుట, కుష్టు వ్యాధిని కలిగించుట మరియు నయంచేయుట వంటి సూచకక్రియలను మోషే ద్వార ఆత్మ జరిగించాడు. మరియు మోషే వారిని నడిపించాలి అని ఇశ్రాయేలును ఒప్పించుటకు ఆయన ఇలా చేశాడు. ఐగుప్తు మీదికి వచ్చిన తెగుళ్లు ఫరో మరియు అతని దేశముకు ఇశ్రాయేలు దేవుడు నిజమైన దేవుడు అని రుజువుపరచుటకు ఉద్దేశించబడినవి. కాబట్టి, నిర్గమకాండము 7:3, మరియు 10:1, 2 వంటి లేఖనభాగములలో అవి సూచకక్రియలుగా పిలువబడుతాయి. ఇశ్రాయేలు అరణ్యంలో సంచారము చేస్తున్నప్పుడు ఆత్మ యొక్క అద్భుతకార్యములు సంఖ్యాకాండము 14:22లో కూడా సూచకక్రియలుగా పిలువబడ్డాయి ఎందుకంటే ఇశ్రాయేలు వాగ్దాన దేశముకు మోషేను అనుసరించాలి అని అవి రుజువు చేస్తాయి. ద్వితీయోపదేశకాండము 4:34, మరియు పుస్తకమంతటిలోని అనేక వాక్యభాగములు, దేవుని నిబంధన దయాదాక్షిణ్యాలకు మరియు విశ్వాసమునకు రుజువుగా ఇశ్రాయేలు నిర్గమములోని సూచకక్రియలను మరియు అద్భుతములను నివేదిస్తాయి. మరియు 2 సమూయేలు 7:23లో, ఇశ్రాయేలు యొక్క వాగ్దాన దేశ విజయములో సూచకక్రియలు మరియు మహాత్కార్యములు కూడా ఉన్నాయి, దేవుడు తన ప్రజల పక్షమున ఉన్నాడు అనియు మరియు కనానీయుల యొక్క అబద్ధ దేవతల మీద అధికారము కలిగి ఉన్నాడనియు రుజువుచేస్తాయి.

అద్భుతమైన సూచకక్రియలను మరియు అద్భుతములను చేయుటకు పాత నిబంధన ప్రవక్తలకు మరియు ఇతరులకు పరిశుద్ధాత్ముడు శక్తి ఇచ్చాడు, మరియు అవి వారి సందేశమును ధృవీకరిస్తాయి. ఉదాహరణకు, అతని పిచ్చితనము మరియు తదుపరి పునరుద్ధరణ వలెనే రాజైన నెబుకద్నెజరు యొక్క కలలు సూచనలు మరియు అద్భుతములుగా ఉన్నాయి అని దానియేలు 4:2, 3 సూచిస్తుంది. నెబుకద్నెజరు చూచిన భవిష్యత్తును గూర్చిన కలలు దేవుని ప్రవచనమును ధృవీకరిస్తాయి. మరియు నెబుకద్నెజరు విజయముకు మూలము దేవుడే అని అతని పిచ్చితనము రుజువు చేసింది. దానియేలు 6:27లో, సింహపు బోనులో నుండి దానియేలు రక్షించబడుట కూడా సూచకక్రియ మరియు మహాత్కార్యముగానే ఉంది, ఎందుకంటే ఇది అతని యొక్క ప్రవచన పరిచర్యను ధృవీకరిస్తుంది.

క్రొత్త నిబంధనలో, పరిశుద్ధాత్ముడు “సూచక క్రియలను మరియు మహాత్కార్యములను” ఇదే విధంగా ఉపయోగించాడు. ఉదాహరణకు, సువార్తలు — ప్రత్యేకముగా యోహాను సువార్త — యేసు యొక్క అద్భుతకార్యములను “సూచకక్రియలు” అని పిలుస్తుంది, ఎందుకంటే అవి ఆయన సందేశమును ధృవీకరించాయి. దీనిని మనము మత్తయి 12:39; లూకా 11:29; మరియు యోహాను 2:11, 23, 3:2, 4:54, మరియు పుస్తకమంతటిలో అనేకచోట్ల చూస్తాము.

> అవి కేవలం శక్తి విస్ఫోటనములు కాదని, కేవలం అద్భుతము మరియు భయమును కలిగించుటకు కాదని చూపించుటకు యోహాను సువార్త యేసు యొక్క

> అద్భుతములను "సూచకక్రియలు"గా సూచిస్తుంది...ఈ రెండు యేసు యొక్క సూచకక్రియలను మరియు మహత్కార్యములను, మరియు శక్తి కార్యములను వివరించుటకు యోహాను సువార్తలోను మరియు ఇతర సువార్తలలోను ఉపయోగించబడినవి. అయితే యోహాను సూచకక్రియల మీద దృష్టిపెట్టాడు ఎందుకంటే ఈ అద్భుతములు వాటికి మించి సూచిస్తున్నాయి అని అతనికి తెలుసు. నీటిని ద్రాక్షారసముగా మార్చుట, వివాహము విందులో తగినంత ద్రాక్షరసమును నిలువచేసుకొనుటలో విఫలమైన వారి యొక్క అవమానమును తొలగించుటను మాత్రమే సూచించదు. యెషయా 25లో ప్రవచించబడిన మెస్సీయ విందు ఆరంభమైనది అనుటకు ఇది నిజముగా ఒక సంకేతంగా ఉంది. లేదా స్పష్టంగా చెప్పాలంటే, యేసు రొట్టెను విరచి దీవించినప్పుడు ఐదువేల మందికి ఆహారము పెట్టుట, ఆయనను ఒక సుదీర్ఘమైన ఉపన్యాసములోనికి నడిపిస్తుంది, ఇందులో మనము తిని మన శరీరములోకి పంపించే రొట్టె కొంతవరకు మాత్రమే మనకు ఆహారము ఇస్తుందిగాని, తండ్రి పరలోకము నుండి నిజమైన, జీవమిచ్చు, నిత్య జీవమిచ్చు ఆహారము ఇస్తున్నాడు మరియు యేసు తానే జీవాహారముగా ఉన్నాడు. లేదా మరల, లాజరు పునరుత్థానము. లాజరు మృతులలోనుండి లేపబడ్డాడు, ఈ లోకములో భౌతికముగా తిరిగిలేచాడు, కాని యేసు మార్తతో ఇలా చెప్పాడు, వాస్తవంగా చెప్పాలంటే ఈ సూచన కూడా అదే సూచిస్తుంది, నేనే పునరుత్థానమును జీవమునై ఉన్నాయి. మరియు యోహాను సువార్త యొక్క ఆరంభములో, యోహాను 5లో, దేవుని కుమారుని స్వరమును ప్రజలు వినే దినమును ప్రస్తుత దినముగా యేసు చెప్పాడు; మృతులు సజీవులుగా ఉంటారు. సువార్త ద్వారా ప్రజలను విశ్వాసములోకి మరియు దేవునియందు జీవమునకు నడిపించుటకు ఆత్మ యొక్క జీవమిచ్చు శక్తి ఇది, మరియు ఒక దినము వస్తుంది, అప్పుడు సమాధులలో ఉన్నవారందరూ, భౌతికంగా మరణించిన వారందరు, కుమారునియందు విశ్వసించని యెడల తీర్పును ఎదుర్కొనుటకు, లేదా కుమారుడు జీవమును ఇస్తాడు గనుక నిత్యజీవమును ఆనందించుటకు పైకి లేస్తారు.
>
> — డా. డెన్నిస్ ఈ. జాన్సన్

యేసు చేసిన అద్భుతములు సూచకములుగా మరియు మహత్కార్యములుగా ఉన్నాయి, అవి ఆయన వ్యక్తిత్వము మరియు సందేశముకు సాక్ష్యమిచ్చాయి. వాస్తవంగా చెప్పాలంటే, దేవునిగా, యేసు ఆయన అనుకున్న అద్భుతమును చేయగలడు. కాని ఆయన అలా చేయలేదు. బదులుగా, యేసు కూడా

అద్భుతములను చేయుటకు పరిశుద్ధాత్ముని మీద ఆధారపడ్డాడు. మరియు పరిశుద్ధాత్ముని సాక్ష్యము ద్వారా ఆయన సువార్త ధృవీకరించబడుటకు ఆయన ఇలా చేశాడు. మత్తయి 12:18, 28; మరియు లూకా 4:14, 18 వంటి వాక్యభాగములలో ఇది స్పష్టముగా ఉంది. అపొస్తలుల కార్యములు 2:22లో పేతురు మాటలను వినండి:

> దేవుడు నజరేయుడగు యేసుచేత అద్భుతములను మహత్కార్య ములను సూచకక్రియలను మీ మధ్యను చేయించి, ఆయనను తనవలన మెప్పుపొందినవానిగా మీకు కనబరచెను (అపొస్తలుల కార్యములు 2:22).

యేసు యొక్క పని సాక్ష్యముగా ఉంది ఎందుకంటే ఆయన దానిని తన స్వశక్తి ద్వారా చేయలేదు. ఆయన వాటిని పరిశుద్ధాత్మ శక్తి ద్వారా చేశాడు.

సువార్తకు సాక్ష్యముగా ఉండుటకు పరిశుద్ధాత్ముడు చేసిన అనేక ఇతర సూచకక్రియలను మరియు మహత్కార్యములను అపొస్తలుల కార్యములు నమోదు చేస్తుంది. ఉదాహరణకు, అపొస్తలులు అనేక మహత్కార్యములను మరియు సూచకక్రియలను చేశారు అని అపొస్తలుల కార్యములు 2:43, మరియు 5:12 చెబుతాయి. మరియు ఈ అద్భుతముల వలన సంఘము వెలుపల ఉన్నవారు కూడా వారిని ఎంతో గౌరవించారు. తదుపరి, అపొస్తలుల కార్యములు 4:30లో, యేసుకు సాక్ష్యముగా దేవుడు తమ ద్వారా సూచకక్రియలను మరియు మహత్కార్యములను జరిగిస్తాడు అని సంఘము ప్రార్థించింది. మరియు అపొస్తలుల కార్యములోని ఇతర ఎపిసోడ్లుఉపాఖ్యానములు దేవుడు ఈ ప్రార్థనను అంగీకరించాడు అని సూచిస్తాయి.

దేవునిని మనకు బయలుపరచుటకు పరిశుద్ధాత్ముడు సృష్టిలోని ప్రతిదానిని ఉపయోగించాడు. మరియు కొన్నిసార్లు ఆయన ప్రత్యక్షంగా మానవులతో సంభాషించాడు. మరియు విశ్వాసులకు అది సువర్తమానముగా ఉంది. అనగా మనము సువార్త ప్రకటించినప్పుడు, మనము చెప్పేదానిలోని సత్యమును గ్రహించుటకు ప్రతి మానవునిలో ఏదో ఉంది. మరియు మనము ఎదుర్కొనే ప్రతిదీ దేవునితో మరియు ఇతర ప్రజలతో మనకున్న సంబంధము కొరకు ఎంతోకొంత విలువైనవాటిని సేర్పుతుంది అని దీని అర్థం. వాస్తవంగా చెప్పాలంటే, ఆత్మ మనకు అనుగ్రహించిన అత్యంత విలువైన ప్రత్యక్షత లేఖనము. మరియు మనము ఎదుర్కొనే ప్రత్యక్షత యొక్క ప్రతి ఇతర భాగమును అనువదించుటలో అదే మన మార్గదర్శకముగా ఉండాలి. తుదకు, ప్రత్యక్షతలన్ని, సరిగా అనువదించబడినవి, ఒకే లక్ష్యముతో ఉంటాయి. అవి దేవుని మహిమను ప్రకటిస్తాయి, మరియు మనలను పశ్చాత్తాపపడి క్రీస్తునందు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షించబడు బద్ధులను చేస్తాయి.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

లోకములో పరిశుద్ధాత్ముని కార్యము అను మన పాఠంలో ఇప్పటివరకు, ఆయన యొక్క సృష్టికార్యము, దైవకృతము మరియు ప్రత్యక్షతను వివరించాము. ఇప్పుడు చివరి ముఖ్య అంశమును చూద్దాము: సాధారణ కృప.

## సాధారణ కృప

"సాధారణ కృప" పాపులైన మరియు రక్షింపబడని మానవులు ఇప్పటికీ సానుకూల మానవ జీవితమును మరియు సంస్కృతిని పొందగలరనేదానికి సంబంధించిన అనేక రకాల బైబిలు బోధనలను కలిగి ఉంటుంది. ఆదాము మరియు హవ్వ పాపములో పడిపోయినప్పుడు, సమస్త మానవాళి శపించబడింది మరియు పాపముకు బానిసలయ్యారు అని ఆదికాండము 3 మరియు రోమీయులకు 5 వంటి లేఖనభాగములు బోధిస్తాయి. అయితే రక్షించబడని, పాపులైన మానవులు అంత చెడ్డవారు కాదు. వారు పూర్తిగా చెడ్డవారు కాదు. వారు ఇతరులకు సహాయము చేస్తారు. వారు తమ పిల్లలను ప్రేమిస్తారు. వారు అందమైన కళను సృష్టించగలరు. గణితము, వైద్యము, మరియు మొదలగువాటిలో వారు నిజమైన మరియు సహాయకరమైనవాటిని కనుగొంటారు. అయితే ఇదెలా జరుగుతుంది? విమోచించబడని మానవులు పాపముకు బానిసలైయ్యారు గనుక, వారు ఇంకనూ సత్యమును, దైవత్వమును మరియు అందమును ఎలా ప్రదర్శించగలరు? "సాధారణ కృప" దీనికి జవాబుగా ఉంది.

1873-1957లో నివసించిన, లూయిస్ బెర్కోఫ్, సాధారణ కృప అను ఆలోచనను తన రచనయైన *క్రమబద్ధ వేదాంతశాస్త్రము*, భాగము 4, అధ్యాయము 3, భాగము B, పేరా 2లో సంగ్రహించాడు. అక్కడ ఆయన చెప్పినది వినండి:

> మనము "సాధారణ కృప"ను గూర్చి మాట్లాడునప్పుడు, మన మనసులో: పరిశుద్ధాత్ముడు హృదయమును నూతనపరచకుండా తన సాధారణ లేదా ప్రత్యేక ప్రత్యక్షత ద్వారా పాపము కట్టడిచేయబడునట్లు, సామాజిక జీవితములో క్రమముగా ఉండునట్లు, మరియు పౌరసంబంధమైన నీతి పెరుగునట్లు చేయునంతగా నైతికమైన ప్రభావమును ప్రయోగించే పరిశుద్ధాత్ముని యొక్క సాధారణ కార్యములను గూర్చియైనా ఆలోచించవచ్చును; లేదా, దేవుడు తనకు మంచిదని తోచిన ప్రతిచోట మరియు సదరు మోతాదులలో ఎటువంటి తారతమ్యములు లేకుండా దేవుడు మానవులందరికీ కూడా అనుగ్రహించునటువంటి వర్షము మరియు సూర్యప్రకాశము,

ఆహారము మరియు పానీయము, వస్త్రము మరియు నివాసముల వంటి సాధారణ ఆశీర్వాదములను గూర్చి కూడా ఆలోచించవచ్చు.

బెర్కోఫ్ సాధారణ కృప యొక్క రెండు ప్రాథమిక రకములను నమోదుచేశాడు. మొదటిగా, చెడును నిర్బంధించు ఆశీర్వాదములను అతడు నమోదుచేశాడు, తద్వారా "పాపము నిరోధించబడింది, సాంఘిక జీవితములో క్రమము ఉంది, మరియు పౌర నీతి ప్రోత్సహించబడుతుంది." మరియు రెండవదిగా, "వర్షము మరియు సూర్యకాంతి, ఆహారము మరియు పానీయము, వస్త్రములు మరియు గుడారము" వంటి మానవుని యొక్క అనుదిన అవసరతలను తీర్చే ఆశీర్వాదముల జాబితాను బెర్కోఫ్ ఇచ్చాడు.

అనేక ఇతర వేదాంతపరమైన అంశములవలెనే, వివిధ సాంప్రదాయములు సాధారణ కృపను వివిధ మార్గములలో నిర్వచించాయి. ఉదాహరణకు, కొందరు జీవితము బహుమతిని చేర్చునట్లుగా కూడా దీనిని నిర్వచించారు. ఇది పాపుల హృదయములను మృదువు చేస్తుంది తద్వారా వారు సువార్తకు భావార్థకంగా స్పందిస్తారు అను విషయమును కలిగి ఉంది అని ఇతరులు ఆలోచిస్తారు. మరియు కొన్ని సాంప్రదాయములు ఈ పదమును ఎన్నడును ఉపయోగించవు. పరిశుద్ధాత్ముని యొక్క కార్యము చివరికి మన రక్షణకు దారితీయకపోతే, అది "కృప" అని కూడా సరిగా పిలువబడదు అని వారు నమ్ముతారు. అయినను, ఈ పాఠంలో మన అవసరతల కొరకు, మంచితనమును ప్రచురము చేయు పరిశుద్ధాత్ముని యొక్క దైవకృత కార్యము, మరియు మానవుని అనుదిన జీవితముకొరకు అనుగ్రహించుట దృష్ట్యా బెర్కోఫ్ యొక్క సాధారణ కృపను మనము అనుసరించుదము.

ఈ దృక్పథముకు అనుగుణంగా, సాధారణ కృప మీద మన చర్చ రెండు ఆలోచనల మీద దృష్టిపెడుతుంది. మొదటిగా, మంచితనమును ప్రచురము చేయు పరిశుద్ధాత్ముని యొక్క కార్యమును మనము చూద్దాము. మరియు రెండవదిగా, జీవమును ప్రచురము చేయు ఆయన పనిని మనము చూద్దాము. మానవులలో మంచితనమును ప్రచురించు ఆత్మ యొక్క పనిని మొదటిగా చూద్దాము.

## మంచితనమును ప్రచురపరచుట

పరిశుద్ధాత్ముడు ఎల్లప్పుడు ఉంటాడు మరియు చురుకుగా ఉంటాడు. ఆయన లోకములో ఎల్లప్పుడు ఉంటాడు మరియు చురుకుగా ఉంటాడు. ఆయన బాధ్యతలలో ఒకటి, లోకములో ఆయన కార్యములలో ఒకటి మంచిదానిని ప్రోత్సహించుట మరియు చెడును నిర్బంధించుట. మరియు ఆయన దానిని ఎలా చేస్తాడు మరియు ఆయన దానిని చేస్తాడని మనకెలా తెలుసు అను ప్రశ్నకు నేను అనుకొనే సులభమైన సమాధానం ఏమనగా లోకము, అనగా పతనమైన లోకము, ఒకవేళ ఇదే లోకములో ఆత్మ యొక్క నియంత్రణ శక్తి మనుగడలో ఉండకపోయినట్లయితే మరింత



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

అధ్వాన్నంగా ఉండేది, మరియు ఒకవేళ ఆత్మ మనుగడలో లేక ఈ లోకంలో అది క్రియాశీలకంగా ఉండని పక్షాన ఈ లోకము ప్రస్తుతం ఉన్నదాని కంటే మరింత తక్కువ మంచిగా ఉండేది అని చెప్పడమే. వేదాంతవేత్తలు దేవుని ప్రత్యేక కృపను గూర్చి మరియు దేవుని సాధారణ కృపను గూర్చి మాట్లాడుతారు, మరియు దేవుని సాధారణ కృప అందరికీ అందుబాటులో ఉంటుంది అని తద్వారా ఈ ఆత్మ ఎక్కడైతే మనుగడలో ఉంటుందో అక్కడ నివసించే వారందరూ ఆయన నుండి వచ్చే మంచితనములో కొంత అనుభవిస్తారు, మరియు ఆయన దుర్మార్గతను అరికట్టుట వలనైన ప్రయోజనాలను కూడా పొందుతారు అని వేదాంతవేత్తలు అంటారు. అన్ని సాంప్రదాయాలకు చెందిన క్రైస్తవులు దీనిని గూర్చి ఇంకొక విషయము కూడా చెప్తారు, ఏమంటే అరికట్టుటకు అసలు దుర్మార్గత అనునదే లేనటువంటి మరియు దేవుడు సృష్టించిన ఈ లోకములో మంచి మినహా మరేమీ ఉండనటువంటి ఒక దినము కొరకు మనము ఎదురుచూస్తున్నాము.

డా. గ్లెన్ ఆర్. క్రెయ్డర్

లోకమును తన భూసంబంధమైన రాజ్యంగా మార్చడమే మానవాళి కొరకైన దేవుని యొక్క ప్రాథమిక ఉద్దేశము. లేఖనములోని మొట్టమొదటి అధ్యాయంలో ఉన్న మానవాళి యొక్క సృష్టి నుండి ఇది స్పష్టమవుతుంది. ఆదికాండము 1:26-28లో, భూమిని నింపి దానిని లోపరచుకొనుట ద్వారా దేవుడు ఆయన తరఫున సృష్టిని పరిపాలించే పనిని మానవాళికి అప్పగించాడు. ఈ భాగాన్ని సాధారణంగా "సాంస్కృతిక ఆజ్ఞ" అని పిలుస్తారు, ఎందుకనగా ఇది ప్రపంచవ్యాప్తంగా మానవ సంస్కృతిని మరియు సమాజాన్ని స్థాపించమని ఆదేశిస్తుంది.

దేవుని రాజ్యానికి ఇవ్వబడిన ఇదే ప్రాముఖ్యత గ్రంథమందంతటా పునరావృతమవుతుంది. చివరిగా, ప్రకటన గ్రంథములో అది దాని నెరవేర్పులోకి వచ్చింది, అక్కడ దేవుని రాజ్యం ప్రపంచమంతా నింపబడింది. ఇది ప్రకటన 11:15లో స్పష్టంగా ప్రస్తావించబడింది. మరియు ప్రకటన 21:1-22:5 అనేది ఈ రాజ్యం ఎలా ఉందో దాని గురించి ఒక వివరణాత్మక వర్ణనను అందిస్తుంది: నూతన యెరూషలేములోని తన సింహాసనము నుండి భూమిమీద రాజ్యమేలే దేవునిని ప్రపంచమంతా సేవిస్తుంది.

సృష్టి కొరకు ఈ లక్ష్యానికి అనుగుణంగా, పరిశుద్ధాత్మ మానవ సంస్కృతి యొక్క విస్తరణ మరియు స్థిరత్వాన్ని సాధ్యం చేసే విధంగా మానవాళిని ప్రభావితం చేస్తాడు. ఉదాహరణకు, రోమా 13:1-7లో పౌలు బోధించినట్లు, మానవ దుష్టత్వాన్ని అరికట్టి మరియు శిక్షించుట కొరకు ఆయన పౌర ప్రభుత్వాన్ని సిద్ధపరిచాడు. యేసు యోహాను 16:8-11లో బోధించినట్లుగా, పౌలు రోమా 1:32 మరియు 2 కొరింథీ. 4:2లో ధృవీకరించినట్లుగా, ఆయన న్యాయము మరియు మనస్సాక్షిని గూర్చిన సాధారణ జ్ఞానంతో మానవాళిని

సిద్ధపరుస్తాడు. అయితే, పాపులైన మానవులు తమ దేవుడు ఇచ్చే మనస్సాక్షి యొక్క తీర్పులను తరచూ తిరస్కరిస్తారు. కానీ ఆ మనస్సాక్షి ఇప్పటికీ మానవ జీవితంలో మరియు సమాజంలో మంచితనం వైపు ప్రభావం చూపుతుంది.

నిజమైన జ్ఞానం యొక్క కొంత కొలతనైనా గుర్తించడానికి ఆత్మ మానవులకు తగిన జ్ఞానం మరియు తెలివితేటలను అందిస్తుంది. ఉదాహరణకు, 1 రాజులు 10; మరియు 2 దినవృత్తాంతములు 9లో షేబా దేశపు అన్యరాణి సొలొమోను యొక్క జ్ఞానాన్ని గుర్తించి గౌరవిస్తుంది. ఆమె సొలొమోను యొక్క జ్ఞానమును చూచినప్పుడు దానిని ఆమె గుర్తించగలిగినంతగా ఆమెకు తగినంత జ్ఞానమును కూడా పరిశుద్ధాత్ముడు ఆమెకు ఇచ్చాడని ఇది సూచిస్తుంది. అధ్యయనం యొక్క అన్ని కోణాలలో కూడా ఇదే సత్యమును గూర్చి చెప్పవచ్చు. యాకోబు 1:17 సూచిస్తున్నట్లుగా, సమస్త సత్యము దైవిక సత్యమైయున్నది. అవిశ్వాసులు సత్యమును కనుగొన్నప్పుడు కూడా ఇదే జరుగుతుంటుంది. యోబు గ్రంథము 32:8లో యోబు యొక్క తెలివిగల యౌవన స్నేహితుడైన ఎలీహు ఇలా అంటున్నాడు:

> అయినను నరులలో ఆత్మ ఒకటి యున్నది సర్వశక్తుడగు దేవుని ఊపిరి వారికి వివేచన కలుగ జేయును (యోబు 32:8).

ఇక్కడ, సమస్తమైన వాస్తవిక జ్ఞానము మరియు అవగాహన అనునవి దేవుని నుండి వస్తాయని ఎలీహు సూచించాడు. మన ఆత్మలతో అనుసంధానించబడిన జ్ఞానము మరియు దేవుని యొక్క ఊపిరి, ఈ జ్ఞానమును అనుగ్రహించువాడు, త్రిత్వములోని సభ్యుడైన పరిశుద్ధాత్ముడే అని సూచిస్తుంది.

అంతేకాక, మంచి ప్రవర్తన మంచి ఫలితములను ఉత్పన్నం చేయునట్లుగా ఈ లోకమును పరిశుద్ధాత్ముడు తన ఏర్పాటులో ప్రభుత్వం చేస్తున్నాడు. బైబిలులోని సామెతలు గ్రంథము వంటి జ్ఞానయుక్త సాహిత్యములోని ప్రధానమైన అంశము కూడా ఇదే. మరియు ఇది సమస్త మానవ సమాజాలలో కూడా వాస్తవికంగానే ఉంది. ఉదాహరణకు, పిల్లలకు క్రమశిక్షణనిచ్చి వారికి బోధననివ్వడం అనేవి వారిని మరింత నాగరికతగల వారిగా మరియు బాధ్యతగల పెద్దలుగా చేస్తుంది. ఇతరులను దయా గుణముతో, సరిగా చూడడం ద్వారా వారు కూడా మిమ్మును అలానే చూచునట్లు దోహదపడుతుంది. నీవు ఎవరైనప్పటికీ కూడా, మృదువైన సమాధానము కోపమును చల్లార్చుతుంది, కానీ కఠినమైన మాటలు కోపమును రేపుతాయి.

అంతేకాక, తప్పు చేయువారిని కొన్నిసార్లు దండించుట ద్వారా మరియు అవసరమైతే చంపడం ద్వారా కూడా పరిశుద్ధాత్ముడు మంచితనమును ప్రచురపరుస్తాడు. కీర్తనలు 75:5-8; మరియు యెషయా 59:15-21 వచనములలో మనము దీనిని చూస్తాము. కీర్తనలు 76:10-12లో మనము ఈ విధముగా చదువుతాము:

> నరుల ఆగ్రహము నిన్ను స్తుతించును ఆగ్రహశేషమును నీవు ధరించుకొందువు. మీ దేవుడైన యెహోవాకు మ్రొక్కుకొని మీ మ్రొక్కుబడులను చెల్లించుడి. ఆయన

> చుట్టునున్నవారందరు భయంకరుడగు ఆయనకు కానుకలు తెచ్చి అర్పింపవలెను. అధికారుల పొగరును ఆయన అణచివేయువాడు భూరాజులకు ఆయన భీకరుడు (కీర్తనలు 76:10-12).

కేవలం ఒక ఉదాహరణగా, నిర్గమకాండము 14లో, దుర్మార్గులైన ఐగుప్తీయుల సైన్యమును దేవుడు ఎఱ్ఱ సముద్రములో నాశనం చేసాడు అని గుర్తుంచుకోండి. వారు ఇశ్రాయేలీయులపై మోపిన భారమును ఇది ఆపివేసి, ఇతర దేశములను సహితము బలవంతము పెట్టకుండా వారిని అరికట్టింది.

ఈ లోకములో పరిశుద్ధాత్ముని ఏర్పాటుతో కూడిన ప్రభుత్వమే మానవ సమాజములన్నిటిని స్వీయ వినాశనమునకు నడిపించకుండా ఆపుటకు గల ప్రధాన కారణంగా ఉంది. అవిశ్వాసులు వారికి చేతనయినంత దుర్మార్గంగా ఉండకుండా ఆయన వారిని నియంత్రిస్తూ, వారు కలిగించే నష్టాన్ని తగ్గిస్తున్నాడు. ఇంకా చూస్తే, ఆయన యొక్క భావార్ధకమైన ప్రభావమే న్యాయవంతమైన ప్రభుత్వాలను, స్నేహపూరితమైన బంధాలను, మరియు ప్రేమగల కుటుంబాలను సృష్టిస్తుంది. మానవ అధ్యయనం మరియు సాధకముల అన్నింటి విషయములో ఉపయోగకరమైన సత్యములను మనము కనుగొనునట్లు చేస్తున్నది ఆయన యొక్క తెలివిగల వరములు మాత్రమే. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ లోకములోని సమస్త సృష్టముల యొక్క మంచితనమునకు వీలు కలిగిస్తున్నది ఆత్మ యొక్క దైవికమైన మంచితనమే.

సాధారణమైన కృప అనుదానిలో మంచితనమును ప్రచురపరచడమును ప్రస్తుతం మనం చూశాము గనుక, జీవమును ప్రచురము చేయు ఆత్మ యొక్క పనిని ఇప్పుడు మనం చూద్దాము.

## జీవమును ప్రచురపరచుట

ఈ పాఠములో మునుపు మనం ప్రస్తావించినట్లుగానే, దైవకృతములో తండ్రి యొక్క పనిని గూర్చి క్రొత్త నిబంధన మాట్లాడునప్పుడు, తన రాజ్యముపై తండ్రికున్న అధికారమును గూర్చి అది సాధారణంగా మాట్లాడుతుంది. కాని, ఆ తండ్రి యొక్క ఆజ్ఞలను నేరవర్చువాడు మాత్రము పరిశుద్ధాత్ముడై ఉన్నాడు. పరిశుద్ధాత్ముడు జీవమును ప్రచురపరచు ఒక విధానము ఏమిటంటే ఆహారము మరియు నీరు వంటి అనుదిన అవసరతలను ప్రజలు పొందుకొనునట్లు లోకము యొక్క సహజ క్రమమును నిర్వహించడం. అపొస్తలుల కార్యములు 14:15-17లో లుస్త్రలోని అవిశ్వాసులతో ఆయన మాట్లాడుతున్నప్పుడు సమస్త మానవుల కొరకైన దేవుని దైవకృతమును గూర్చి పౌలు ప్రస్తావించాడు:

> ఆకాశమును భూమిని సముద్రమును వాటిలో ఉండు సమస్తమును సృజించిన జీవముగల దేవుడు ... ఆయన ఆకాశమునుండి మీకు వర్షమును, ఫలవంతములైన రుతువులను దయచేయుచు, ఆహారము ననుగ్రహించుచు, ఉల్లాసముతో మీ హృదయములను నింపుచు... (అపొ. 14:15-17).



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

బిడ్డలను కని వారిని పెంచునట్లు మానవులను అనుమతించుట ద్వారా కూడా పరిశుద్ధాత్ముడు జీవమును ప్రచురపరచుచున్నాడు. ఆదికాండము 20:18; మరియు 29:31; ద్వితీయోపదేశకాండము 28:11, మరియు 30:9; మరియు కీర్తనలు 113:9 వంటి వచనములలో ప్రత్యుత్పత్తి మీద ఆయనకు ఉన్న శక్తి ప్రస్తావించబడింది. ఆదికాండము 33:5; మరియు యెహోషువా 24:3, 4 వంటి బిడ్డలు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము అను చెప్పు వచనముల ద్వారా కూడా ఇది మరింత విదితమౌతుంది. కీర్తనలు 127:3లో మనము ఈ విధముగా చదువుతాము:

> కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము గర్భఫలము ఆయన యిచ్చు బహుమానమే (కీర్తనలు 1273).

అంతేగాక, పరిశుద్ధాత్ముడు ఓర్పుగలవాడు, దయగలవాడు మరియు మానవులందరి యెడల కృపగలవాడు, ఎప్పటికీ విశ్వాసమునకు రానివారి విషయములో కూడా ఆయన ఇలానే ఉన్నాడు. కీర్తనలు 145:8, 9; యెషయా 26:10; రోమీయులకు 2:4, 5 మరియు అనేక ఇతర స్థలములలో కూడా మనము దీనిని చూడగలము. ఒక ఉదాహరణను చూచుటకు, లూకా 6:35లో యేసు ఏమి చెప్పాడో వినండి:

> మీరైతే ఎట్టి వారిని గూర్చియైనను నిరాశ చేసికొనక మీ శత్రువులను ప్రేమించుడి, మేలుచేయుడి, అప్పు ఇయ్యుడి; అప్పుడు మీ ఫలము గొప్పదైయుండును, మీరు సర్వోన్నతుని కుమారులై యుందురు. ఆయన, కృతజ్ఞతలేనివారియెడలను దుష్టుల యెడలను ఉపకారియై యున్నాడు (లూకా 6:35).

క్రైస్తవులు దేవునివలె ఉండుటకు యేసు బోధించిన ఒక మార్గము ఏమనగా శత్రువులను ప్రేమిస్తూ వారికి మంచి చేయుట. దేవుడు తనంతట తానుకూడా ప్రేమిస్తూ తన శత్రువుల యెడల దయగలగి ఉండగలిగినప్పుడు మాత్రమే ఈ ఉపదేశమునకు కొంచెం అర్థం అనేది ఉంటుంది – దేవుడు కూడా ఇలానే ఉన్నాడు.

> ఆయనపై ఎవరు ఆధారపడతారో ఎవరు ఆధారపడరో ఎవరు రక్షింపబడతారో ఎవరు రక్షింపబడరో దేవునికి తెలుసు. అయినప్పటికీ కూడా బైబిలు స్ఫటికమంత స్పష్టంగా ఉంది, వ్యక్తులందరి యెడల ఆయనకు "సృష్టి" విధమైనదిగా అని నేను పిలిచే ఒక విధమైన ప్రేమ ఉంది. ఇందువలనే, ఉదాహరణకు, నీతిమంతులమీదను అనీతిమంతులమీదను దేవుడు వర్షమును కురిపింపజేస్తున్నాడు; ఈ ఇరువురి పొలములపై కూడా ఆయన వర్షమును కురిపిస్తున్నాడు అని బైబిలు చెప్తుంది. కేవలం విశ్వాసముగల రైతు చేనిలో మాత్రమే వర్షము కురియునట్లు దేవుడు చేయడం లేదు; ఇరువురి చేనులపై కూడా ఆయన వర్షమును కురిపిస్తున్నాడు. అయితే, దేవుడు

ప్రేమగలవాడు గనుక మరియు వ్యక్తులందరినీ దేవుడు తన సొంత పోలికెలో చేసియున్నాడు గనుక, సమస్త జీవులపై ఆయనకు సృష్టి విధమైన ఒక కనుదృష్టి ఉన్నది అనుటలో కొంచెం అర్థం ఉంది. ఇప్పుడు, బైబిలు "ఎన్నుకొనబడినవారు"గా పిలుస్తున్న, విమోచింపబడినవారిపై, పశ్చాత్తాపము మరియు విశ్వాసముతో ఆయన యొద్దకు వచ్చువారిపై ఒక ప్రత్యేకమైన తండ్రి ప్రేమ ఉన్నదని నేను తలుస్తున్నాను. కాబట్టి, దేవుడు కలిగియుండే ఒక విధమైన ప్రేమ ఉంది, కానీ దేవుడు కలిగియుండు ఒక సాధారణ విధమైన ప్రేమ కూడా ఉంది, వ్యక్తులందరిని గూర్చి ఆలోచన కలిగియుండు ఆత్మ యొక్క పరిచర్య ద్వారా దీనిని మనము చూస్తాము.

— డా. డాని ఎకిన్

మానవ సమాజము మరియు సంస్కృతిలో ఆత్మ మంచితనమును ప్రచురపరుస్తున్నట్లుగానే, జీవమును ఆయన ప్రచురపరచు విధానము కూడా ఈ లోకమంతటిలో దేవుని రాజ్యమును నిర్మించుటలో సహాయపడుతుంది. మానవులు ఈ భూమిని వశపరచుకొని, దానిలోని సృష్టియంతటిని ఏలునట్లు, మరియు దేవుని పోలికెలో ఈ భూమిని నింపునట్లు మానవులకు ఇది శక్తినిస్తుంది. కానీ జీవమును ప్రచురపరచు క్రమములో, పాపపూరితమైన మానవులకు కూడా సంస్కృతిపరంగా వారికి అవసరం లేని మంచి యీవులను సహితము వారికి అనుగ్రహించునంత కృపాసహితముగా ఆత్మ ఉన్నాడు.

మన పాఠములోని ఈ భాగములో ఇంతకుముందు, అపొస్తలుల కార్యములు 14లో అవిశ్వాసులైన లుస్త్రలోని వారితో పౌలు మాట్లాడిన మాటలను మనం చూసాము, అక్కడ దేవుడు ఈ లోకమును సృష్టించి దానికి ఆహారమును అందిస్తూనే ఉన్నాడు అని అతడు వారితో అన్నాడు. కానీ అపొస్తలుల కార్యములు 14:17లో పౌలు వారికి చెప్పిన చివరి మాటను ఒకసారి వినండి:

> [జీవముగల దేవుడు] ఉల్లాసముతో మీ హృదయములను నింపుచు (అపొస్తలుల కార్యములు 14:17).

ఇది ఎంతటి ఆశ్చర్యకరంగా అనిపించినప్పటికీ, సమస్త మానవాళి – ఆఖరుకు దేవుని ద్వేషించువారితో సహా – తమ జీవితములలో హృదయపూర్వకమైన సంతోషమును అనుభవించునట్లు అనుగ్రహించునంతగా పరిశుద్ధాత్ముడు దయగలవాడిగా మరియు జాలిగలవాడిగా ఉన్నాడు.

పరిశుద్ధాత్ముని యొక్క సాధారణ కృప అను పరిచర్యయే ఆయనను మనము గౌరవించి అభినందించుటకు ఒక ఉత్తమమైన కారణంగా ఉంది. యోగ్యులుకానివారి యెడల సహితము దయ, కరుణ మరియు సహనముల వ్యక్తీకరణగా అది ఉంది. మానవ సంస్కృతిలో సమస్త మంచితనము మరియు క్రమమునకు ఇది ఆధారముగా ఉంది. అవిశ్వాసులు దేవునికి విరోధముగా ప్రవర్తించడం మాని, తమ

పాపములను బట్టి పశ్చాత్తాపపడి, క్రీస్తునందు క్షమాపణ పొందడానికి ఇది ఒక బలమైన కారణముగా కూడా ఉంది.

## ముగింపు

ఈ లోకములో పరిశుద్ధాత్ముని యొక్క పనిని గూర్చిన పాఠములో, ఈ విశ్వము ఆరంభమైనప్పుడు ఆయన సృష్టిపనిని మనం వివరించి, ప్రకృతి మరియు మానవాళి విషయములోని ఆయన ఏర్పాటుతో కూడిన కార్యమును విశాలంగా వివరించాము. తన ప్రత్యక్షతను వివరించు అనేక మాదిరులను అన్నిటిని అవలోకనము చేయడం ద్వారా ఆయన ప్రత్యక్షతా కార్యమును కూడా చూసాము, మరియు ఆత్మయే సమస్త ప్రత్యక్షతలకు మూలముగా ఉన్నాడని కూడా మనం స్థాపించాము. మంచితనమును మరియు జీవమును ప్రచురపరచు విషయములో సాధారణ కృపా కార్యమును కూడా మనం జాడ తీసాము.

ఈ లోకములో పరిశుద్ధాత్ముని ప్రసన్నతకు సుదీర్ఘమైన ఫలితాలు ఉన్నాయి. మనము చూచినట్లుగానే, సృష్టి యొక్క మొదటి క్షణము నుండే మనుగడను ఆయన ఏర్పరచుతూ, పైకెత్తి పట్టుకొంటూ దానిని నడిపిస్తున్నాడు. సమస్త జీవము, సమస్త చరిత్ర, మరియు సమస్త వాస్తవికత ఆయన పనిమీద ఆధారపడియుండి దానికిగల వ్యక్తీకరణగా ఉన్నాయి. మరియు ఇది విశ్వాసులందరికీ స్థైర్యము మరియు ఆదరణకు గొప్ప మూలముగా ఉంది. ప్రతి క్షణములో కూడా దేవుడు తానే మనతో ఉన్నాడు. మనకు సమస్తమును సమకూర్చుతున్నాడు. ఆయన మనలను రక్షిస్తాడు. ఆయన మనలను ప్రేమిస్తాడు. తన రాజ్యము యొక్క పరిపూర్ణతను అంతిమంగా ఈ భూమిపైకి తెచ్చునంతగా, మరియు ఆయన ఆశీర్వాదముల పరిపూర్ణతను మనకు తెచ్చునంతగా ఆయన ఈ సృష్టి యొక్క ప్రతి ముఖచిత్రమును నియంత్రిస్తున్నాడు.